



# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శనివారం 13, మే 2023 16 పేజీలు


## అంగరంగ వైభవంగా కొండగట్టులో హనుమాన్ జయంతి

### అంజన్న కు చేరిన భద్రాద్రి రాములోరి పట్టువస్త్రాలు, తలంబ్రాలు

### ఘనంగా మొదలైన జయంతోత్సవాలు

**మల్యాల, ప్రభాత వార్త:** తెలంగాణలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.




2వ పేజీలో...











# అంగరంగ వైభవంగా కొండగట్టులో హనుమాన్ జయంతి

**మొదటి పేజీ తురువాయి..**

ఈనెల 15 వరకు జరిగే ఉత్సవాలకు హనుమాన్ దీక్షలు చేపట్టిన భక్తులు వేల సంఖ్యలో మాల విరమణ చేసుకునేందుకు కొండగట్టుకు తరలిరానున్నారు. జయంతి సందర్భంగా భద్రాచలం సీతారాముల స్వామివారి ఆలయం నుండి అంజన్న కు పట్టువస్త్రాలను, తలంబ్రాలను అక్కడి ఈవో రమాదేవి తీసుకువచ్చారు. ఆలయ అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో వై జంక్షన్ వద్ద కళాకారుల డప్పు, డోలు, సాంస్కృతిక నృత్యాలతో శోభయాత్ర తో చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పట్టు వస్త్రాలు, తలంబ్రాలను శ్రీ స్వామివారి ఆలయంలో సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, రక్షాబంధనం, రుత్విక్ వరణం, అరణి మధనం, దేవత ఆహ్వానం నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారి మూలవిరాట్ కు వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళవాయిద్యాల తో శ్రీ స్వామివారి ఉత్సవ మూర్తులను భక్తుల మధ్య యాగశాలకు తరలించి అగ్ని ప్రతిష్ట, అభిషేకాలు, హవనం, పారయాణాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు జైశ్రీరామ్.... జై హనుమాన్ నినాదాలతో కొండగట్టు ఆలయ పరిసరాలన్ని హోరెత్తాయి. ఈ కార్యక్రమంలో మల్యాల జడ్పిటిసి కొండపలకల రామ్ మోహన్ రావు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, ఆలయ ఈవో టంకశాల వెంకటేష్, ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, ఉప సర్పంచ్ కొండబత్తిని త్రినాథ్, ఆలయ ప్రధాన అర్చకులు జితేందర్, స్థానాచార్యులు కపిందర్, అర్చకులు చిరంజీవి, వెంకటరామన్ లు పాల్గొన్నారు.

**మొదలైన హనుమాన్ దీక్షపరుల రద్దీ:** ఆలయంలో మూడు రోజుల పాటు జయంతి సందర్భంగా మాల విరమణ కోసం వివిధ ప్రాంతాల నుండీ దీక్ష స్వాములు కాలినడకన వాహనాలలో కొండపైకి చేరుకుంటున్నారు. దీంతో కొండపైన పార్కింగ్ స్థలాలలో వాహనాల రద్ధీతో పాటు కొండపైన దీక్షస్వాములు సాధారణ భక్తులతో ఆలయంలో రద్ధీ మొదలైంది. ఎండలు మండిపోవడం వల్ల దీక్ష స్వాములు సాయంత్రం వేళలో కొండగట్టుకు భారీ సంఖ్యలో చేరుకున్నారు. కాగా శుక్రవారం వైద్య సిబ్బంది ఐదు చోట్ల శిబిరాలను ఏర్పాటు చేయగా, అంబులెన్స్ కూడా అందుబాటులో ఉంచారు. శుక్రవారం వైద్య సిబ్బంది ఐదు చోట్ల ఏర్పాటు చేయగా, అంబులెన్స్ కూడా అందుబాటులో ఉంచారు.

**నీళ్ళు లేని చలివేంద్రాలు..:** కాగా ఘాట్ రోడ్డు వెంబడి ఏర్పాటు చేసిన చలివేంద్రాలలో నీళ్ళ డ్రమ్ములు ఏర్పాటు చేయకపోవడం వల్ల భక్తులు తాగునీటి కోసం అవస్థలు పడ్డారు. కేవలం తడకలతో కేంద్రాలను ఏర్పాటు చేసి అందులో మంచినీరు అందుబాటులో ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వదిలిపెట్టారని భక్తులు వాపోయారు. దీంతో అనేక మంది భక్తులు దాహార్తి తీర్చుకునేందుకు కొండపైన అధిక ధరలకు కూల్ డ్రింక్స్, వాటర్ బాటిల్‌లను కొనుగోలు చేయాల్సి వచ్చింది.

## ఇథనాల్ ఫ్యాక్టరీపై ప్రజలకు అవగాహన సదస్సు



**వెల్గటూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని పాసిగామ,స్తంభంపెల్లి గ్రామాల సమీపంలో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీపై ప్రజలకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ అవగాహన సదస్సుకు మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్,టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీంధర్‌రావు,జిల్లా కలెక్టర్ యాస్మిన్‌భాష హాజరై మాట్లాడారు.ఇథనాల్ ఫ్యాక్టరీ జీరో పొల్యూషన్,లేటెస్ట్ టెక్నాలజీతో రూ.50 కోట్లతో నిర్మిస్తున్నారని జల,వాయు,కాలుష్యం ఉండదని,కేంద్ర,రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిబంధనల మేరకు ఈ పరిశ్రమను నిర్మిస్తున్నారని తెలిపారు.ఇక్కడ పరిశ్రమ నిర్మాణమైతే ఈ ప్రాంత ప్రజలకు వేల ఉద్యోగాలు వచ్చి ప్రాంతం అభివృద్ధి చెందుతుదన్నారు.ఈ పరిశ్రమ వ్యవసాయ ఆధారిత పరిశ్రమ అని రైతులు పండించిన పంట ముడిసరును మాత్రమే తయారీకి ఉపయోగిస్తారని తెలిపారు.పర్లపల్లి ఇథనాల్ పరిశ్రమ 2006 సంవత్సరంలో నిర్మించారని ఆ పరిశ్రమ మొలసిస్‌తో ఇథనాల్‌ను తయారుచేస్తారని ఇక్కడ నిర్మించే పరిశ్రమ పూర్తిగా జీరో పొల్యూషన్‌తో నిర్మితమౌతుందని భరోసా కల్పించడానికి ప్రయత్నం చేయగా కాలుష్యం వెదజల్లే ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మించి,మా ప్రాంత ప్రాణాలతో చెలగాటం ఆడుకోవద్దని,తక్షణమే దీనిని ఇక్కడ నుండి వేరే ప్రాంతాన్ని తరలించాలని స్థానికులు చల్లూరి రామచంద్రంగౌడ్,పొడేటి సతీష్,కిరీటి,గోపాతి నరేష్,వేదిక ద్వారా ప్రభుత్వాన్ని వేడుకున్నారు.జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్,ఆర్డీవో మాధురి,తహశీల్దార్ రమేష్,సిఐ బిళ్ల కోటేశ్వర్,ఎస్సై నరేష్‌కుమార్ ఉన్నారు.

## ప్రభుత్వ రేషన్ బియ్యం.. రైళ్లలో పక్క రాష్ట్రానికి తరలింపు

### 30నెలలుగా రైస్ మిల్లు యజమానులకు రిసైక్లింగ్ పండుగ
### నామకేవాస్తేగా 6ఎ కేసులు నమోదు.. అంతమాయ

**జమ్మికుంట, ప్రభాతవార్త** పేద, అట్టడుగు ప్రజల ఆకలి కొంతభాగం తీర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ దుకాణాల ద్వారా ఇంట్లో ఒక వ్యక్తికి 5కిలోల చొప్పున రూపాయికి కిలో బియ్యం సరఫరా చేసేది. 30నెలల క్రితం కరోనా మహమ్మరి పుణ్యమా అని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుతం ఒక వ్యక్తికి 6కిలోల చొప్పున ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీ చేస్తుండడంతో ఆ బియ్యాన్ని కేవలం 2శాతం ప్రజలు మాత్రమే భోజనానికి వాడుతుండగా మిగతా మధ్యతరగతి వారు, ఇతరులు దళారులకు అమ్ముతుండడంతో ఈ రేషన్ బియ్యం అమ్మకాల సేకరణలో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పెద్ద పెద్ద రైస్ మిల్లుల యాజమాన్యాలు పెద్ద పాత్ర పోషిస్తుండడం మరో పక్క బ్రోకర్లు నేరుగా రేషన్ దుకాణాల నుండి బియ్యం తీసుకున్న రేషన్ కార్డుల వారి నుండి కిలోకు 8రూపాయల నుండి 10రూపాయలకు జిల్లా వ్యాప్తంగా సేకరిస్తున్నారు. హుజురాబాద్ పాత తాలూకా పరిధిలో రేషన్ బియ్యం సేకరించి సంవత్సరం పొడువున ఈ బియ్యాన్ని రిసైక్లింగ్ చేసి ప్రభుత్వం సిఎంఆర్ కింద వరిధాన్యం సేకరించి మిల్లులకు ఇస్తున్న కోటాలో ఈ రేషన్ బియ్యాన్ని కలిపి ప్రభుత్వ రంగ సంస్థలైనా ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా(ఎఫ్‌సిఐ), స్టేట్ వేర్‌హౌసింగ్ గోదాంలలోకి ఎసికెకు 15వేల రూపాయలు మాములు ఇచ్చి అదే రేషన్ బియ్యాన్ని ప్రభుత్వానికి పెట్టి రైస్ మిల్లుల యాజమాన్యాలు కొందరు కోట్లాది రూపాయల దందా కొనసాగిస్తుండగా మరికొందరు బడా బ్రోకర్లు రేషన్ బియ్యాన్ని సేకరించి కిలోకు 20-22 రూపాయల చొప్పున పౌల్ట్రీ ఫాంలకు(కోళ్ల దానా), డైరీలకు, తెల్ల పందుల పెంపకాలకు రేషన్ బియ్యం తరలిస్తున్నారు. మరికొంత మంది మోటార్ వాహానాలపై తరలిస్తే చెకింగ్‌లో పట్టుబడుతున్నారని, రూట్ మార్చి గత 6మాసాలుగా సికింద్రాబాద్ నుండి బలార్షా వైపు వెళ్తున్న రైలు బండ్లలో ఉచిత బియ్యాన్ని ఎలాంటి లగేజీ చార్జీలు లేకుండా ఉచితంగానే తరలిస్తున్నారు. గురువారం సాయంత్రం సికింద్రాబాద్ నుండి బలార్షా వెళ్తున్న భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ లో రేషన్ బియ్యాన్ని స్మగ్లింగ్ చేసే నలుగురు సభ్యుల కలిగిన ఒక ముఠా జనగామ రైల్వే స్టేషన్ మొదలుకుని పెద్దపల్లి రైల్వేస్టేషన్ వరకు పలు స్టేషన్‌లలో ఆయా ప్రాంతాలలో సేకరించిని రేషన్ బియ్యాన్ని రైలు ఎక్కించి రైల్వే బోగీలోని ప్రయాణికులు కూర్చునే సీట్ల కింద 25కిలోల బియ్యాన్ని పోసి తరలిస్తున్న దృశ్యాలు ప్రభాతవార్తకు చిక్కాయి. బియ్యం తరలించే వారిని ప్రభాతవార్త ప్రశ్నించగా, బస్తాలు ఎక్కువగా ఉండడంతో లగేజీ చార్జీలు, అధికారులకు మాములు చెల్లించాల్సి వస్తుందని, దీనితో తమకు గిట్టుబాటు కావడంలేదని వారు తెలిపారు. రోజు రేషన్ బియ్యాన్ని గ్రామాలలో 8రూపాయల కిలో సేకరించిన వారి దగ్గర నుండి 10రూపాయల కిలో చొప్పున తాము కొనుగోలు చేసి మహారాష్ట్రలోని బలార్షా, చంద్రపూర్, రాజూరా, నకోడా, గుగ్గుస ప్రాంతాలలో 20-25 రూపాయలకు కిలో చొప్పున అమ్మడం జరుగుతుందని, మరి కొన్ని చోట్ల వంద కిలోల బియ్యం ఇచ్చి వంద కిలోల గోదుమలు తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. నిత్యం రైళ్లలో 50క్వింటాల నుండి 100 క్వింటాల వరకు తీసుకెళ్లడం జరుగుతుందని, ఇక్కడి నుండి అక్కడికి అన్ని శాఖల అధికారులకు మాముళ్లు ముడుతుందని బియ్యం మహారాష్ట్ర చేరుతాయని కొన్ని సందర్భాలలో బియ్యం వదిలి పారిపోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని వారు వాపోయారు.

**జిల్లా ఉన్నతాధికారుల నిర్లక్ష్యం..** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేలాది కోట్ల రూపాయలు నిధులు కేటాయించి పేద ప్రజలకు బుక్కెడు బువ్వ పెడుదామన్న దృడ సంకల్పం ఒక పక్క రైతాంగం పండించిన వరి పంటను మద్దతు ధరలకు కొనుగోలు చేయాలన్న సంకల్పం మరో పక్క సదుద్దేశంతో పౌరసరఫరాల శాఖ కింద రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ సహకారంతో నడుపుతున్న రాష్ట్రం ఒకప్పుడు బియ్యంతో పాటు 9 రకాల నిత్యవస వస్తువులను పంపిణీ చేసేది. అలాంటిది 8సంవత్సరాల కాలంలో నూనె, చింతపండు, పప్పులు, చెక్కర, కిరోసిన్, అన్ని మాయమైపోయాయి. కేవలం దొడ్డు బియ్యం మాత్రమే సిఎంఆర్ కింద మిల్లుల నుండి సేకరించి రేషన్ దుకాణాలకు సరఫరా చేస్తుంది. ఈ బియ్యంలో అప్పుడప్పుడు వేలాది క్వింటాళ్ల సన్నబియ్యం కూడా దొడ్డు బియ్యంలో కలిసి రావడంతో ఆ బియ్యాన్ని అధికారులు రేషన్ దుకాణ డీలర్లు కుమ్మక్కై రేషన్ కార్డులు కలిగిన ప్రజలకు ఆ బియ్యం దక్కకుండానే బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. 2020 కరోనా మహమ్మరి రావడంతో కేంద్ర ప్రభుత్వం రూపాయికి కిలో ఇచ్చే బియ్యాన్ని ఉచితంగానే మొదటి దఫా ఒక వ్యక్తి 10 కిలోల చొప్పున, రెండోవ దఫాల 5, 6 కిలోల చొప్పున పొడగిస్తూ వచ్చింది. కేంద్ర ఉచితంగా ఇస్తున్న బియ్యానికి ఒక్క రూపాయి తీసుకుంటే ప్రజల ఆగ్రహానికి ఇక్కడ గురవుతామో అన్న భయానికి రాష్ట్ర ప్రభుత్వం 5కిలోలకు అదనంగా మరో కిలో కలిపి 6కిలోలు ఉచితంగానే ఇస్తున్నారు. ఈ ఉచిత బియ్యం పంపిణీ రేషన్ దుకాణాల ద్వారా డిసెంబర్ 2023 నాటికి పంపిణీ చేయడం జరుగుతుందని భారత ప్రభుత్వం ప్రకటించింది. రేషన్ డీలర్లకు వంద కిలోల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తే ప్రభుత్వం 70రూపాయలు కమీషన్‌గా చెల్లిస్తున్నది.

**సిఎంఆర్ కింద బియ్యం సేకరణ లోపబూయిష్టం...** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలను, రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకుని సిఎంఆర్ కింద ధాన్యం సేకరించి మిల్లు యజమానులకు ఒక్కోక్క మిల్లులకు 100-200 లారీల వరిధాన్యాన్ని నమ్మకంగా అప్పగిస్తే జిల్లాలో 25శాతం మిల్లుల యజమానులు వరిధాన్యాన్ని ఆంధ్రప్రధేశ్, ఒరిస్సా లాంటి రాష్ట్రాలతో పాటు ఇతర దేశాలకు ఎగుమతి చేసే బ్రోకర్లకు ఎక్కువ ధరలకు అమ్ముకున్నారు. మరికొందరు సన్న వరిధాన్యాన్ని బియ్యంగా మార్చి, రాష్ట్ర వ్యాప్తంగా బియ్యం రిటేల్, హోల్‌సేల్ అమ్మకున్న సందర్భాలు కోకొల్లలు. ఇటీవల హుజురాబాద్ నియోజకవర్గంలో పౌరసరఫరాల శాఖ అధికారులు సిఎంఆర్ వరిధాన్యాన్ని తనిఖీలు చేయగా హుజురాబాద్-జమ్మికుంట ప్రాంతంలో వంద లారీల వరిధాన్యాన్ని 3సంవత్సరాలుగా అమ్ముకుని ఇంత వరకు బియ్యం పెట్టని మిల్లులు తనిఖీలలో బయటపడ్డాయి. మిల్లర్లతో కుమ్మక్కైన అధికారులు నామామాత్రంగా 6ఎ కింద కేసులు నమోదు చేసి నామామాత్రంగా చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వానికి సిఎంఆర్ కింద తీసుకున్న వరిధాన్యానికి బదులు రేషన్ దుకాణాల ద్వారా, రేషన్‌కార్డు లబ్దిదారుల నుండి బియ్యం సేకరించి ఆ బియ్యాన్ని రిసైక్లింగ్ చేసి సిఎంఆర్ బియ్యం కింద ప్రభుత్వానికి అప్పగిస్తున్న సంఘటనలు ఇటీవల జమ్మికుంటలో వెలుగు చూసాయి. ప్రభుత్వ అధికారుల తీరులో మార్పు రానంత కాలం బియ్యం రిసైక్లింగ్ జరుగుతునే ఉంటుందని ఈ ప్రాంత ప్రజలు వాపోతున్నారు.







## రైతు బజార్ చేపల మార్కెట్ పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ నరేష్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్స్,విద్య నగర్ రైతు బజార్ మార్కెట్,కొత్త బస్ స్టాండ్ చేపల మార్కెట్ పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ బి.నరేష్.ఈ సందర్భంగా పబ్లిక్ టాయిలెట్స్ లో అన్ని సౌకర్యములు ప్రతిరోజు పరిశీలించాలని,అసౌకర్యం ఉన్న యెడల వెంటనే చేపట్టుటకు సిబ్బందిని ఆదేశించారు.అలాగే పబ్లిక్ టాయిలెట్స్ అన్ని పరిశుభ్రంగా ఉంచాలని,ప్రతి షెడ్యూల్ ప్రకారంగా క్లీన్ చేయించాలని,వాటర్ ఫెసిలిటీ ప్రతి రోజు చూడాలని తెలిపారు.పట్టణ ప్రజలు కూడా పబ్లిక్ టాయిలెట్స్ వినియోగించుకోవాలని కోరారు.అలాగే విద్యనగర్ రైతు బజార్ మార్కెట్,కొత్త బస్‌స్టాండ్ చేపల మార్కెట్,పరిశీలించి సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం నిషేదం అని ప్లాస్టిక్ వాడితే జరిమానా విధించడం జరుగునని వ్యాపారులకు తెలియజేశారు.వీరి వెంట ఇన్స్పెక్టర్ బాల ఎల్లం,ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్,సిబ్బంది పాల్గొన్నారు.



# ఆగని ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల ఆత్మహత్య యత్నాలు

**ఆగని ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల ఆత్మహత్య యత్నాలు**

**- శుక్రవారం పురుగుల మందు త్రాగిన మరో బాధితుడు**

**- ప్రైవేట్ ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్న ముర్మూర్ గ్రామవాసి**

**- బాధితునికి భార్య, ఇద్దరు కుమార్తెలు**

**- ఆర్థికంగా దెబ్బతిని మనోవ్యధతో ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడని భార్య, బంధువుల వెల్లడి**



గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్)లో శుక్రవారం నాడు మరో బాధితుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. ఆర్ఎఫ్‌సిఎల్‌లో శుక్రవారం అంతర్గాం మండలం ముర్మూర్ గ్రామానికి చెందిన చెరుకు తోట శ్రీనివాస్ అనే 38 సంవత్సరాల యువకుడు (సల్ఫైడ్) అనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించడం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో తీవ్ర కలకలం రేపింది. ఈ సంఘటనతో ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఆత్మహత్య యత్నాల సంఖ్య నాలుగుకు చేరింది. అయితే ఈ నాలుగులో ముంజ హరీష్ అనే యువకుడు గత సంవత్సరం ఆగస్టు 27వ తేదీన మృతి చెందిన విషయం ప్రజలకు తెలుసు. కాగా మరో ఇద్దరు యువకులు ఆసుపత్రిలో చికిత్స పొంది మృత్యువు నుంచి తప్పించుకున్నారు. ఇది నాల్గవ సంఘటన. ప్రస్తుతం ఆ ఆత్మహత్యకు యత్నం చేసిన యువకుడు గోదావరిఖని పట్టణంలోని లక్ష్మినగర్‌లో గల మమత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ యువకునికి చికిత్స చేస్తున్న డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ప్రస్తుతం పేషంట్ పరిస్థితి విషమంగా ఉందని, మరో 24గంటల పాటు పరిశీలనలో ఉంచి, అప్పటి వరకు ఏ విషయం చెప్పలేమని తెలిపారు. అయితే శుక్రవారం ఆసుపత్రిలోని ఇంటెన్సివ్ కేర్ వార్డులో ఉన్నారు. అక్కడ చికిత్స బాధ్యతలు చూస్తున్న సిస్టర్ కూడా పేషంట్ స్పృహలో లేరని, ప్రనస్తుతం పేషంట్ ఆరోగ్య పరిస్థితులు చెప్పలేమని అన్నారు. డాక్టర్ సూచించినట్లు మరో 24గంటల అబ్జర్వేషన్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. శుక్రవారం సాయంత్రం 5గంటల ప్రాంతంలో పేషంట్ బంధువులను వార్త విలేఖరి సంప్రదించగా, శ్రీనివాస్ ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగం కోసం 8,40,000 రూపాయలు మధ్యవర్తుల ద్వారా డబ్బులు అప్పు చేసి ఉద్యోగం కోసం పెట్టాడని, ఆ డబ్బులు రాక ఉద్యోగం లేక, పని చేసిన దానికి జీతం లేక అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, ఈ బాధలతో ఈ రోజు పురుగుల మందు తాగి ఈ ఘటకు పాల్పడ్డారని వాపోయారు.

**అప్పులు పెరిగిపోవడంతోనే ఆత్మహత్యకు యత్నం**

**- భార్య పద్మ, అక్క విజయలక్ష్మి, సోదరుడు వెంకటేశ్వర్ రావు**

ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగం కోసం చెరుకు తోట శ్రీనివాస్ లక్షల రూపాయలు అప్పులు చేశాడు. ఆ అప్పులు తీర్చేందుకు మరో మార్గం కనపడకపోవటంతో ఆత్మహత్యకు యత్నించాడు.







శ్రీనివాస్‌కు ఇద్దరు కుమార్తెలు పెద్ద అవ్మాయి ఇంటర్మీడియేట్ అయింది. రెండవ అమ్మాయి మొన్ననే పదవ తరగతి పాసైంది. ఇక ఈయన సమస్యలు ఎవరూ పట్టించుకోవడం లేదు. అప్పులు పెరిగి పోతున్నాయి. రోజు రోజు పెరిగి పోతున్న సమస్యలతో వెనకబడి పోతున్న బాధితులకు మరో మార్గం కనిపించడం లేదని రోధిస్తున్నారు. ఈ సమస్యలను ఎవరూ పరిష్కారం చేస్తారని వారు అమాయకంగా ప్రశ్నించారు.



**ఎమ్మెల్యే బాధ్యత వహించాలి**

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల సమస్యల పరిష్కారం కోసం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బాధ్యత వహించాలి. ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల సమస్య ఆరని మంటల్లా తయారు అయింది. గతంలో తానే బాధ్యత వహిస్తానని ప్రతి పైసా ఇప్పిస్తానని చెప్పిన మాటలు ఎమ్మెల్యే మరిచిపోయారా. ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగాల కోసం డబ్బులు పెట్టిన వారందరినీ పిలిపించి, ఎవరి డబ్బులు వారికి నయా పైసాతో సహా ఇవ్వాలి. లేకపోతే ఇలాగే ధైర్యం చెదిరి పోతారు. వారి సమస్యలు పరిష్కారం చేయాలంటే వారికి మరో సమస్య సృష్టించడం సరికాదు.

**ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల సమస్య ఎమ్మెల్యే వెంటనే పరిష్కరించాలి**

**- ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగుల సంఘం నాయకులు అంబటి నరేష్**

ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల సమస్యను వెంటనే



పరిష్కరించి, వారి కుటుంబంలో ప్రశాంతత నెలకొల్పాలి. బాధితుల సమస్య పనరిష్కారం శాశ్వతంగా పష్కారం చేయపోతే బాధితుల ఉసురు తగలకుండా పోదు. ఎమ్మెల్యే సమస్యలు పరిష్కారం చేయమంటే కొందరు మరో సమస్య సృష్టిస్తున్నారు. ఈ సమస్యలు పరిష్కారం చేయకుంటే బాధితులు ఎమ్మెల్యేను విడిచి పెట్టరు. ఎవరి డబ్బులు వారికి ఇప్పించాలి.

## ముఖ్యమంత్రి కప్ విజయవంతానికి అందరు సహకరించాలి

**- కమిటీ చైర్మన్ కొండ శంకర్**

మంథని - ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సాహించాలనే ఉద్దేశంతో గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను వెలికి తీయటానికి గాను నిర్వహించనున్న ముఖ్యమంత్రి కప్‌ను మండల పరిధిలోని యువకులు, క్రీడాకారులు విజయవంతం చేయాలని క్రీడల కమిటీ చైర్మన్ ఎంపిపి కొండ శంకర్ కోరారు. శుక్రవారం మండల పరిషత్తుకార్యాలయంలో నిర్వహించిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 15నుండి 17వరకు మంథనిలో ముఖ్యమంత్రి కప్ క్రీడలు నిర్వహించ బడుతాయని దీనిలో మండలంలోని యువకులు అదేవిధంగా మున్సిపల్ పరిధిలోని క్రీడాకారులు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారలు వయసు 15-36 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. మండలస్థాయిలో నిర్వహించే పోటీల్లో ఫుట్‌బాల్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్స్‌లాంటి అంశాలతో క్రీడలు నిర్వహించ బడుతాయన్నారు. అదేవిధంగా అథ్లెటిక్స్‌లో 100మీటర్ల రన్నింగ్ పోటీ ఉంటుందన్నారు. ఆసక్తిగల వారు ఈనెల 13 సాయంత్రం లోపు గ్రామాల పేరుతో టీంసభ్యుల పేర్లు ఇవ్వాలన్నారు. పేర్లు ఈ క్రింది నంబర్లకు 9848474428, 9866449920, 9866829770, 9000627946 పంపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో క్రీడల కన్వీనర్ ఎంపిడివో రమేశ్, సభ్యులు తాహసీల్దార్ బండి ప్రకాశ్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, మున్సిపల్ కమీషనర్ శారద, ఎఎస్సై, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

### విద్యార్థులను అభినందించిన కల్వచర్ల సర్పంచ్

రామగిరి - ప్రభావార్త



ఇటీవల ప్రకటించిన ఇంటర్ ప్రథమసంవత్సరం ఫలితాల్లో కల్వచర్ల గ్రామానికి చెందిన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించగా వారిని శుక్రవారం సర్పంచ్ గంట పద్మవెంకటరమణరెడ్డి అభినందించారు. గ్రామానికి చెందిన గోకిన త్రిష 470 మార్కులకు గాను 465 మార్కులు, చింత సంతోష్‌రెడ్డికి 470మార్కులకు గాను 463మార్కులు సాధించారు. ఈ సందర్భంగా సర ్ ంచ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించి గ్రామానికి మంచిపేరు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణరెడ్డి, చావ గోవింద్ తదితరులు ఉన్నారు.

### బస్టాండ్‌లో మరిచిపోయిన సెల్‌ఫోన్ అందజేత

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని బస్‌స్టేషన్‌లో లింగయ్య అనే ప్రయాణికుడు తన సెల్‌ఫోన్‌ను శుక్రవారం మరిచిపోగా దానిని గుర్తించిన బస్టాండ్ కంట్రోలర్ కెఆర్ రెడ్డి సెల్‌ఫోన్‌లోని నంబర్ ద్వార అతనికి సమాచారం అందించి తిరిగి ఫోన్ అప్పగించాడు. కాగా తాను మరిచిపోయిన ఫోన్‌ను తిరిగి తనకు అప్పగించిన కంట్రోలర్ కెఆర్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కంట్రోలర్ కెఆర్‌రెడ్డిని డిఎంతో పాటు పలువురు అభినందించారు.

### చిన్నఓదాల గ్రామంపైన చక్కర్లు కొట్టిన విమానం..!

మంథని - ప్రభావార్త

మంథని మండలం చిన్నఒదాల గ్రామంలో శుక్రవారం ఉదయం ఒక విమానం అతిసమీపం నుండి చక్కర్లు కొటి ్టంది. భారీ శబ్దం చేస్తూ గ్రామంపైనుండి విమానం చక్కర్లు కొట్టడం గ్రామస్థులు భయపడిపోయారు. కొద్దిసేపటి తరువాత విమానం మానేరు నదిదాటి తాడిచెర్ల మీదుగా వెళ్లిపోయినట్లు గ్రామస్థులు తెలిపారు. ఇదిలా ఉండగా విమానం చక్కర్లు కొట్టడం పట్ల పలువురు పలువిధాలుగా భావిస్తున్నారు. మావోయిస్టుల కదలికలు ఉన్నాయనే సమాచారంతో విమానం ద్వార ఏరియల్ వ్యూ చూశారని పలువురు అనుమానిస్తున్నారు.

### నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణ శివారులోని జంబిగద్దె ప్రాంతంలో గత 32రోజులుగా ఇళ్ల స్థలాల కోసం నిరుపేదలు పోరాటం చేస్తున్నారని వారికి ఇండ్ల స్థలాలు కేటాయించాలని తెలంగాణ గిరిజన సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీమా సాహెబ్ అన్నారు. ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేస్తున్న నిరుపేదలకు సంఘీభావ ం ప్రకటించిన ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, పెద్దలకు కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను అప్పనంగా అప్పజెప్పున్న ప్రభుత్వాలు పేదలకు 100గజాల ఇంటి స్థలం ఇవ్వడానికి ఎందుకు వెనుకడుగు వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతినాయక్, గుమ్మడి రమేష్, రజియా సుల్తానా, కాసం యశోధ, నాగరాజు, పోశన్న, శివ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-I పరీక్షను, పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి.

### -జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

జూన్ 11వ తేదీన జరుగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను ప్రశాంత వాతవరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ కొరకు జిల్లా కేంద్రంలోని వివిధ పాఠశాలల్లో, కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 30 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి వసతి కల్పించాలని, వేసవి దృష్ట్యా జిల్లా వైద్య-ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పరీక్ష కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని మున్సిపాలిటీల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### -జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

నిర్మల్ జిల్లాలోని మూడు మున్సిపాలిటీలలో జరుగుతున్న అభివృద్ధి పనుల పర్యవేక్షణ పై జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి శుక్రవారం కలెక్టర్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ పారిశుద్ధ్య, పట్టణ ప్రణాళిక విభాగ అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. రెవెన్యూ విభాగమునకు సంబంధించిన రెవెన్యూ పెంపొందించుకునేందుకు దానితో పాటు ఆదాయ వనరులు పెంపొందించుకొనుటకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా పురపాలక శాఖ ద్వారా జరుగుతున్న పలు అభివృద్ధి పనుల పర్యవేక్షణ, నిర్వహణకు జరుగుతున్న జాప్యాన్ని తగ్గించి, పనుల వేగవంతం చేయాలని, ఆదేశించారు. శానిటేషన్ విభాగమునకు సంబంధించి రాబోయే వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని నీటి ముంపునకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి శానిటేషన్ పరంగా ఎటువంటి ఆటంకాలు కలగకుండా, కాలనీలో నీళ్లు నిలువకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ కమిషనర్ సివిఎన్ రాజు, భైంసా కమిషనర్ వెంకటేషన, ఖానాపూర్ కమిషనర్ రత్నాకర్లు తదితరులు పాల్గొన్నారు.

## అల్లందేవిచెర్వులో నూతన రేషన్ షాపు కోసం అదనపు కలెక్టర్‌కు వినతి

*సంస్థాన్‌నారాయణపురం, మే 12 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గ్రామం నుంచి నూతనంగా ఏర్పడిన అల్లందేవిచెర్వు గ్రామానికి నూతన రేషన్ షాపును మంజూరు చేయాలని కోరుతూ ఆ గ్రామ సర్పంచ్ సుర్వి యాదయ్యగౌడ్ శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి విన్నవించారు. అల్లందేవిచెర్వు పరిధిలో గొల్లగూడెం, నాగారిగూడెం కలిపి మొత్తం 280 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. రేషన్ తీసుకునేందుకు సర్వేల్ గ్రామం 3 కిలో మీటర్ల దూరంలో ఉందని, అల్లందేవిచెర్వులో నూతన రేషన్ షాపును ఏర్పాటు చేస్తే ప్రజలకు మరింత చేరువౌతుందని కోరారు.

## రేషన్ షాపు ఏర్పాటు కోసం ఆర్డీఓకు వినతి

*చౌటుప్పల్, మే 12 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలంలో నూతనంగా ఏర్పడిన అల్లందేవిచెర్వు గ్రామానికి నూతన రేషన్ షాపును మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం ఆ గ్రామానికి చెందిన సుర్వి రాజు, వెంకటేశం, లింగస్వామిలు చౌటుప్పల్ ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అల్లందేవిచెర్వు పరిధిలో గొల్లగూడెం, నాగారిగూడెం కలిపి మొత్తం 280 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. రేషన్ తీసుకునేందుకు సర్వేల్ గ్రామం 3 కిలో మీటర్ల దూరంలో ఉందని, అల్లందేవిచెర్వులో నూతన రేషన్ షాపును ఏర్పాటు చేస్తే ప్రజలకు మరింత చేరువౌతుందని కోరారు.

## బతుకమ్మలతో నిరసన తెలిపిన జూనియర్ పంచాయితీ కార్యదర్శులు

*నల్లగొండ టౌన్, మే 12 ప్రభాతవార్త*

సర్వీస్ క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్, అవుట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శుల శాంతియుత నిరవధిక సమ్మెలో భాగంగా శుక్ర వారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బతుకమ్మలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి బిఎస్పీ రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ కవిత, జిల్లా స్థాయి నాయకులు, ఎస్సీ, ఎస్టీ టీచర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొంపల్లి భిక్షపతి, బీసీ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ యాదవ్, బీసీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శంకర్‌గౌడ్, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్ పాల్గొని వారి మద్దతు తెలియజేస్తూ సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ పంచాయితీ కార్యదర్శులను వారి నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణిస్తూ రెగ్యులర్ చేయాలని, చనిపోయిన



పంచాయితీ కార్యదర్శుల కుటుంబాలకు న్యాయం చేయాలని, అవుట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను జూనియర్ పంచాయితీ కార్యదర్శులుగా పరిగణించాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణలో బహుజన రాజ్యం రావడం ఖాయం

*చిట్యాల, మే 12 ప్రభాతవార్త*

తెలంగాణలో బిఎస్పీ అధికారంలోకి వస్తే ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సీఎం అవుతారని ఆ పార్టీ అధినేత్రి మాయావతి ప్రకటించడం పట్ల నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని హర్షం వ్యక్తం చేశారు. బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరిగినన్ని రోజులు యూపీలో బిఎస్పీ గెలిచిందని తెలిపారు. ఈవిఎం ద్వారా ఎన్నికలు మొదలైనప్పటి నుండి బిజెపి గెలుస్తుందన్నారు. సీఎం కెసిఆర్ యుపి పాలనను కాపీ కొట్టాలని చూశారని, తాము చేసినట్లు మూడెకరాల భూమి ఇవ్వలేకపోయారని విమర్శించారు. కెసిఆర్ అంబేద్కర్ రాజ్యాంగం మారుస్తాను అన్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను ఎన్నికల్లో గెలవనివ్వలేదని గుర్తు చేశారు. ఒ కుటుంబం తెలంగాణను దోచుకుంటుందని దుయ్య బట్టారు. ప్రగతి భవన్ మీద నీలి జెండా ఎగరేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 213 రోజులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలంగాణలో పర్యటించారని అధికార పార్టీ వాళ్లు ఎన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి దిగ్విజయంగా పూర్తి చేశారని తెలిపారు.



## ఆత్మీయ సత్కార సభను విజయవంతం చేయాలి

*కోదాడ టౌన్, మే 12 ప్రభాతవార్త*

హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలోని ఎన్‌టిఆర్ కళామందిరంలో ఈ నెల 14న కోదాడ ఆత్మీయ ప్రచార సమితి సత్కార సభను విజయవంతం చేయాలని నిర్వాహకులు సంఘోజ నాగాచారి, అమరగాని కృష్ణయ్యలు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోదాడ ప్రాంత వాసులు ఉద్యోగ వ్యాపారాలతో పాటు పలు కారణాలతో హైదరాబాద్‌లో స్థిరపడ్డారని ఊరు మారినప్పటికీ మూలాలు అక్కడే ఉన్నాయని అక్కడి మధురస్మృతులను మరోసారి గుర్తుకు తెచ్చుకునేందుకు వివిధ రంగాల్లో కోదాడ ప్రాంతంలోని ప్రముఖులకు సభలో సత్కరించనున్నట్లు పేర్కొన్నారు. విశ్రాంత ఆంధ్ర ఉపన్యాసకులు శ్రీరామకవచం వెంకటేశ్వరరావు, మంత్రిప్రగడ భరతరావు, తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్, పంచాయితీరాజ్ కమీషనర్ మంత్రిప్రగడ హనుమంతరావుతో పాటు పలువురు ప్రముఖులను సత్కరించనున్నట్లు పేర్కొన్నారు. కోదాడ ప్రాంతవాసులు, మిత్రులు, శ్రేయోభిలాషులు సభకు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## రోగులకు సేవ చేయడంలో నర్సుల పాత్ర ప్రత్యేకం

*చిట్యాల రూరల్, మే 12 ప్రభాతవార్త*

రోగులకు సేవ చేయడంలో నర్సుల పాత్ర ప్రత్యేకమైనదని, వారు దైవంతో సమానమని యువజన సంఘాల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని చిట్యాల



మండలంలోని వట్టిమర్తి గ్రామంలో హరికృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరంలో వైద్య సేవలందిస్తున్న నర్సులను ఆయన శాలువాతో సన్మానించి నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలని ఎంతో మంది ఆలోచిస్తారని కానీ అది కొందరికే సాధ్యమవుతుందన్నారు. అలాంటి వృత్తియే నర్సింగ్ అని పేర్కొన్నారు. నర్సులు అన్ని వర్గాల ప్రజలకు సేవలందించి అందరి మన్ననలు పొందుతున్నారని, చిరునవ్వుతోనే వారు సపర్యలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. స్రవంతి, పద్మ, స్వరాజ్యం, పుష్పలత, పద్మలత, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## డైకిన్ ఎయిర్ కండీషన్ షోరూం ప్రారంభం

*నల్లగొండ టౌన్, మే 12 ప్రభాతవార్త*

పట్టణంలోని మజీదా గడియారం సెంటర్ సమీపంలో మదీనా మజీద్ సెంటర్ వద్ద నూతనంగా ఆధునిక హంగులతో సౌకర్యాలతో ఏర్పాటు చేసిన డైకిన్ ఎయిర్ కండీషన్ షోరూమ్‌ను ఆ కంపెనీ రీజనల్ డైరెక్టర్ ఎన్. కుటుంబరావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైకిన్ కంపెనీ దేశవ్యాప్తంగా ప్రజాదరణ పొంది నాణ్యతకు మారుపేరుగా ప్రసిద్ధిగాంచిందన్నారు. ఈ షోరూమ్ నల్లగొండలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ పని చేస్తుందని, పట్టణ ప్రజలు అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. గత సంవత్సరం ఎయిర్ కండీషన్‌లు దేశంలో భారీగా అమ్ముడుపోయాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ గణేషరావు, షోరూమ్ ఓనర్ హమీద్, షోరూమ్ ఏసీ హెడ్ జగదీష్, సర్వీస్ సెంటర్ శివ, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపుకు కృషి చేయాలి

*నల్లగొండ టౌన్, మే 12 ప్రభాతవార్త*



హరిత శుక్రవారం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కెవి రమణాచారి మున్సిపల్ సిబ్బందితో కలిసి మర్రిగూడ జంక్షన్ బుద్ధవనం వద్ద నాటిన మొక్కలకు నీటిని పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలు ప్రతి శుక్రవారం తమ ఇంటి పరిసరాల్లోని మొక్కలకు పాదులు తీసి నీటిని పోసి సంరక్షించుకోవాలన్నారు. అలాగే కుండీలు, కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకుని ఫ్రైడే డ్రైడేగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్‌కుమార్, వెంకన్న, ఎసిపి నాగిరెడ్డి, ఎఇ రవీందర్, హరితహారం సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

*ఆలేరు, మే 12, ప్రభాతవార్త:*

ఆలేరు మండల కేంద్రంలోని కొల్లూరు గ్రామంలో పిల్లి శ్రీను ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి సహకారంతో గ్రామశాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించి దశదినకర్మకు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దశరథ, మాజీ సర్పంచ్ శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే

**-- మల్యాల తహశీల్దార్ సుజాత**

మల్యాల, ప్రభాత వార్త:



వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని, వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని మల్యాల తహశీల్దార్ సుజాత అన్నారు. మల్యాల తహశీల్దార్ ఛాంబర్లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముద్రించిన సీనియర్ సిటిజన్స్ పిలుపు ద్విమాస పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ పిలుపు ప్రత్యేక ద్విమాస పత్రికలు వయోవృద్ధుల సంరక్షణ చట్టంపై అవగాహనకు దర్పిణులుగా ఉన్నాయన్నారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు సీనియర్ సిటిజన్స్ కు చేస్తున్న సేవలను మల్యాల తహశీల్దార్ సుజాత అభినందించారు. జిల్లా రెవెన్యూ ఉద్యోగుల మాజీ అధ్యక్షుడుగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ తాను అహర్నిశలు ఉద్యోగుల పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని, వయోవృద్ధుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తల్లిదండ్రులైన వృద్ధులను నిరాదరిస్తే ట్రిబ్యునల్ చైర్మన్ అలయ ఆర్డీవో కు 3 నెలల నుంచి 6 మాసాల వరకు జైలు శిక్ష విధించే అధికారం వయో వృద్ధుల సంరక్షణ చట్టంలో ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల సిఎం కేసీఆర్ వయోవృద్ధుల చట్టంలో చేసిన సవరణలు సీనియర్ సిటిజన్స్ కు భరోసా నిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, సీనియర్ల సిటిజన్ల జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు ఎండి. యాకుబ్, కోశాధికారి వెలుముల ప్రకాష్, మల్యాల నాయబ్ తహశీల్దార్ అరుణ్ కుమార్, గిర్దావర్ రాజేందర్ రావు, జిల్లా, డివిజన్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్‌లో సత్తాచాటిన విద్యార్థులను సన్మానించిన ఉప సర్పంచ్ త్రినాథ్

మల్యాల, ప్రభాత వార్త:



పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించి తమ ప్రతిభ చాటిన మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన విద్యార్థులను ఉప సర్పంచ్ కొండబత్తిని త్రినాథ్ అభినందించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మ్యాన పావని, సంద మైత్రి లు 10 జిపిఏతో మార్కులు సాధించడం పట్ల ఉప సర్పంచ్ వారికి శాలువా కప్పి సన్మానించారు. ఇదే విధంగా విద్యార్థులు పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత స్థానంకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు ముల్క మల్లయ్య, బాలే సంజీవ్, బాలే నవీన్, బాలే వంశీ తదితరులు పాల్గొన్నారు.

## స్వాగత్ గ్రాండ్ రెస్టారెంట్ ప్రారంభించిన విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని శ్రీరామ హస్పటల్ సమీపంలో గల జనార్దన్ స్వాగత్ గ్రాండ్ రెస్టారెంట్ ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించారు. అదే విధంగా జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, దేశిని కోటి, స్థానిక కౌన్సిలర్ శ్రీపతి నరేష్, పిట్టల రమేష్, పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14న హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయాలి

**-- బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్**

జమ్మికుంట, ప్రభాత వార్త:

ఈనెల 14న ఆదివారం కరీంనగర్లో జరిగే హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయాలని బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రతి ఒక్క హైందవ సోదరుడు హైందవుల ఐక్యత కోసం హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఒక సంకల్పం బలంతో కదలి రావాలని కోరుతూ ఈ యాత్రలో పాల్గొనాలని ఆయన కోరారు. జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ ప్రతి షాపు షాపులకు తిరుగుతూ ప్రచారం చేశారు. ఆయన ఆలయంలోని పూజారులను, భక్తులను కలిసి మా జిల్లా పట్టణ శ్రేణులు తిరిగి విజ్ఞప్తి చేయటం జరిగింది. ఈ యాత్రకు కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్, అస్సాం సిఎం హేమంత్ బిస్వ శర్మ ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని ఆయన తెలిపారు.

## అమ్మవార్ల అనుగ్రహంతో శంభునిపల్లి గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**-- విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



భూ లక్ష్మి మహా లక్ష్మి అమ్మవార్ల అనుగ్రహంతో శంభునిపల్లి గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట మండలంలోని శంభునిపల్లి గ్రామంలో భూ లక్ష్మి మహా లక్ష్మి బొడ్రాయి ప్రతిష్ట వేడుకల్లో విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

**-- గ్రామ దేవతల దయతో గ్రామ ప్రజలు పాడిపంటలతో సుఖంగా ఉండాలి : ఎమ్మెల్యే ఈటల**

గ్రామ దేవతల దయతో శంభునిపల్లి గ్రామ ప్రజలు పాడి పంటలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. జమ్మికుంట మండలంలోని శంభునిపల్లి గ్రామంలో భూ లక్ష్మి మహా లక్ష్మి బొడ్రాయి ప్రతిష్ట వేడుకల్లో ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఈటల


వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం గంగారం గ్రామానికి చెందిన జింక సంపత్ కుమారుడి వివాహం, మండలంలోని మామిడాలపల్లి గ్రామానికి చెందిన గుడిపాటి గణేష్ రెడ్డి వివాహం శుక్రవారం జరుగగా వారి వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇదిలా ఉండగా పోతిరెడ్డిపల్లిలో చెవులి శ్రీనివాస్ కుమారుడు సాయి విందు కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, సర్పంచ్ కొల్లూరు సంధ్య బాపు రావు, నేతలు పెద్ది మల్లారెడ్డి, ఎనగంటి శ్రీనివాస్, మోటం వెంకటేష్, కుమార్, ఉడుత కుమార్, వెంకటేష్, ఉప సర్పంచ్ దామోదర్ రెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీనివాస్ యాదవ్ సతీమణి శ్వేత

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్వీ నాయకులు కాసు నాగార్జున్ యాదవ్ సౌజన్య సహోదరి స్వప్న నరేష్ యాదవ్ వివాహం జమ్మికుంట పట్టణంలోని దినేష్ కన్వెన్షన్ లో శుక్రవారం జరుగగా తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ సతీమణి గెల్లు శ్వేత పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నాయకులు మురళి, పుల్ల రాజేష్, శ్రీకాంత్, బుడిగే శ్రీకాంత్, రాజశేఖర్, నాగరాజు, ఆవుల తిరుపతి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదాత క్యాతం పోసాని సంస్మరణ సభ

ఓదెల, ప్రభాత వార్త:

నేత్రదాత క్యాతం పోసాని సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించి, కుటుంబ సభ్యులకు, ముఖ్య అతిథులకు తహశీల్దార్ కె. రమేష్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ చేతుల మీదుగా జ్ఞాపికను కుమారులు లింగమూర్తి, వెంకట లక్ష్మి, మల్లేశం, భాగ్యలక్ష్మి, సదానందం శారద కుతూరు అల్లుడు రాధ తిరుపతి లకు అందజేసి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ (వ్యవస్థాపక అధ్యక్షులు) అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్ మాట్లాడుతూ.... ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన నేత్రదాత కుటుంబ సభ్యులకు విస్తృతంగా అవయవ, శరీర దానాలపై కృషి చేస్తున్న సదాశయ ఫౌండేషన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓదెల సభ్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు, సారంగం, ప్రసాద్, సంతోష్, సాయికృష్ణ, నవీన్, ఆడెపు సత్యనారాయణ, పృథ్వీరాజ్ పాల్గొని కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. సమాజహితాన్ని కోరి నేత్రదానం చేసిన దాత కుటుంబాన్ని ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, వాసు, త్రివేది అభినందనలు ధన్యవాదములు తెలిపారు. ఆర్కెస్ట్రా బృందం బానేష్ ఆధ్వర్యంలో గీతాలాపన చేశారు.

## సిఎం కప్ ఆట స్థలాన్ని పరిశీలించిన తహశీల్దార్

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలో త్వరలో సిఎం కప్ పోటీలు జరుగునందున శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలోని స్థలాన్ని ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, తహశీల్దార్ రాజయ్య, ఎంపిడివో శ్రీనివాస్, అధికారులు పరిశీలించారు.

మెటుపల్లి వార్త

## ఎస్ఐ అనిల్ యాదవ్ సస్పెన్షన్ ను ఎత్తివేయాలని జిల్లా అధ్యక్షులు ఐలయ్య యాదవ్ డిమాండ్

ఓదెల, ప్రభాత వార్త:



ఎస్ఐ అనిల్ యాదవ్ సస్పెన్షన్ ను ఎత్తివేయాలని జిల్లా అధ్యక్షులు ఐలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర యాదవ హక్కుల పోరాట సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ.... జగిత్యాల ఎస్ఐ గా పనిచేస్తున్న అనిల్ యాదవ్ ను రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం బలహీన వర్గాలకు చెందిన వాడని ఎలాంటి ఎంక్వయిరీ లేకుండా సస్పెండ్ చేయడం బాధాకరమని వారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉధృతి అవుతుందని ప్రభుత్వం వెంటనే స్పందించి అనిల్ యాదవ్ సస్పెన్షన్ ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్

వీణవంక, ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉచిత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని కోర్కల్ గ్రామంలో సర్పంచ్ వరలక్ష్మి స్వామి ముఖ్య అతిథిగా హాజరై కంటి వెలుగు ఉచిత శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం రామంచ గ్రామానికి చెందిన మాడుగుల రాజిరెడ్డి (55) అప్పుల బాధతో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోయినట్లు మృతుడి భార్య ఉమ శుక్రవారం రోజున ఇచ్చిన ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు ఎస్సై సామల రాజేష్ తెలిపారు. మృతుడికి ముగ్గురు కూతుర్లు, భార్య ఉన్నారు. ముగ్గురు కూతుర్ల వివాహాల అనంతరం అయినటువంటి అప్పును తీర్చలేక దిగులుచెంది ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు లుంగీతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొని మరణించినట్లు భార్య ఉమ తెలిపింది. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్‌కు పంపినట్లు ఎస్సై తెలిపారు.

# బైక్ కొనివ్వలేదని ఆగిన పెళ్ళి

### -- బైక్ కొనిచ్చి పెళ్ళి జరిపించిన ఎమ్మెల్యే డా. రసమయి

### -- ఆడబిడ్డ కన్నీళ్ళు తుడిచిన పేదోళ్ళ పెద్దన్న రసమయి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



బైక్ కొనివ్వ లేదని ఓ పెళ్ళి కొడుకు ఏకంగా పీటల మీద పెళ్ళినే ఆపేసి పెళ్ళి కూతురుకు కన్నీళ్ళు పెట్టించిన సంఘటన శుక్రవారం శంకరపట్నం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఈ బాధాకరమైన సంఘటనను కళ్ళారా చూసి చలించిపోయిన మంచి మనస్సున్న మారాజు, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ ఆగిపోయిన పెళ్ళి జరిపించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. శంకరపట్నం మండలం అంబాల్‌పూర్ మాజీ సర్పంచ్ గాజుల లక్ష్మి మల్లయ్య కూతురు అనూష వివాహం సైదాపూర్ మండలం వెన్నంపల్లి యువకుడితో ఇటీవల కుదిరింది. కట్నం కింద రూ. 5 లక్షలతో పాటు బైక్ ఒప్పుకున్నారు. అమ్మాయి తల్లిదండ్రులది నిరుపేద దళిత కుటుంబం అయినప్పటికి అప్పోసొప్పో చేసి పెళ్ళికి ముందే రూ. 5 లక్షలు ముట్టజెప్పారు. శుక్రవారం కేశవపట్నంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో వివాహం జరగాల్సి ఉండగా ఆశీర్వదించడానికి ఎమ్మెల్యే రసమయి ఫంక్షన్ హాల్‌లో అడుగు పెట్టారు. పెళ్ళి బాజా మొగాల్సిన పచ్చని పందిట్లో వధువు వరుడి ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం దర్శనమిచ్చింది. దీంతో నాకు బైక్ కొనిస్తేనే అమ్మాయి మెడలో తాళి కడుతాను లేకపోతే వెళ్ళిపోతాను అంటూ పెళ్ళి కొడుకు భీష్మించడంతో పెళ్ళి కూతురు కుటుంబ సభ్యులంతా కన్నీటి పర్యాంత మయ్యూరు. ఈ బాధకరమైన సంఘటనను కళ్లారా చూసిన ఎమ్మెల్యే రసమయి పెళ్ళి కొడుకుతో మాట్లాడి నచ్చజెప్పి బైక్ నేను కొనిస్తాను అంటూ లక్ష రూపాయల నగదును పెళ్ళి కొడుకు తండ్రి చేతిలో పెట్టాడు. దీంతో పెళ్ళికి అంగీకరించిన వినయ్ అనూష మెడలో తాళి కట్టడంతో కథ సుఖాంతం అయ్యింది. రసమయి స్వయంగా దగ్గరుండి పెళ్ళి పనులు అన్ని చూసుకుంటూ తోబుట్టువు లాంటి చెల్లెలి పెళ్ళికి కట్నంగా బైక్ కొనిచ్చి తన ఔధార్యాన్ని చాటుకున్నారు. మంచి తనానికి మారు పేరుగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్న మీరు పదికాలాల పాటు చల్లగా బతకాలి సారూ అంటూ అమ్మాయి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రసమయి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎక్తాయాత్రను తరలిరండి

### -- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



ఈనెల 14 న కరీంనగర్‌లో నిర్వహించే హిందూ ఏక్తా యాత్రకు తరలిరావాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి లో శుక్రవారం నిర్వహించిన అభయాంజనేయ, కాశీవిశ్వేశ్వర విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాల సందర్భంగా హజరైన్నారు. అనంతరం స్థానికంగా భక్తులతో మాట్లాడుతూ.... కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామాల్లో దేవాలయాలు నిర్మించే బాధ్యతలను నిర్వర్తించడం గొప్ప అదృష్టమని పేర్కొన్నారు. నిర్మాణంలో పాలుపంచుకున్న దాతలందరికి ఆలయ కమిటికి ధన్యవాదములు తెలిపారు. బండి సంజయ్‌ను శాలువాలతో సన్మానించారు. కమిటి చైర్మన్ మేడిపల్లి జనార్ధన్ రెడ్డి, కేతిరెడ్డి లక్ష్మారెడ్డి, నీలం రాంరెడ్డి, బూట్ల శ్రీనివాస్, పింగిళి కృష్ణారెడ్డి, నీలం రాంరెడ్డి, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, వెంకటేశం, చైతన్య, సంపత్, బిజెపి మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, సీనియర్ నాయకులు నాగరాజు, శ్రీనివాస్ గౌడ్, రాజు యాదవ్, సుగుణాకర్, బండి స్వామి, శ్రీధర్, చందు, అరవింద్ తదితరులు ఉన్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్

### పార్టీలో చేరిన పట్టణ రజక సంఘం నాయకులు

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణానికి చెందిన పట్టణ రజక సంఘం అధ్యక్షుడు పెద్దింటి రాజుఈసి మెంబర్లు బోరగల రాజేశం,బోరగల రాజేష్,మరిపెల్లి రాజుగంగారం,గంగాధర్,గంగరాం,శ్రీనివాస్,రవి,లక్ష్మణ్,రాజేష్,రాజేంధర్,ం ాజయ్య,తదితరులను పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్.వెంట మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,టెంపుల్ డైరెక్టర్ మరిపెల్లి నారాయణ,కౌన్సిలర్లు కప్పల శ్రీకాంత్,మేక పద్మావతి,పవన్‌లు పాల్గొన్నా

## గంగాభవాని దేవాలయం నిర్మాణానికి 50వేల విరాళం ఇచ్చిన ఎంపిపి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండల అధ్యక్షురాలు కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి



మండలంలోని రామకృష్ణ కాలనీలో నిర్మిస్తున్న గంగా భవాని దేవాలయం నిర్మాణానికి 50 వేల విరాళం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మీసాల అంజయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## బావిలో దూకి వృద్ధురాలు ఆత్మహత్య

ధర్మపురి,ప్రభాతవార్త :

అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది బావిలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడింది ఓ వృద్ధురాలు.పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఉన్నాయి.ధర్మపురి మండలం నక్కల పేట గ్రామానికి చెందిన తక్కల నరసవ్వ గత కొంత కాలం నుండి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది.దాంతో జీవితంపై విరక్తి చెంది వారింటి సమీపాన గల వ్యవసాయ బావిలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడింది.మృతురాలు కుమారుడు కనకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ శంకర్ తెలిపారు.

## పెద్దమ్మ తల్లి బోనాల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



అంతర్గాం ముదిరాజ్ సంఘం వారి పెద్దమ్మ తల్లి బోనాల జాతరకు హాజరై ప్రత్యేక పూజలు చేసి,ముదిరాజ్ సంఘం వారికి,సభ్యులకు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, రైతుబంధు సమితి అధ్యక్షులు రవీంధర్‌రెడ్డి,సర్పంచ్ బోనగిరి నారాయణ, ఉపసర్పంచ్ నామ శేఖర్‌రెడ్డి,మాజీ ఎంపిటిసి చిన్నవేణి సురేష్,ముదిరాజ్ కులస్తులు చేన్నవేణి శంకర్,అంజయ్య,బొంతల జలేంధర్,అన్నవేని నరేష్,వీరవెని సాయి,ముదీరజ్ సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎఫ్సిఎల్ బాధితుల ఆత్మహత్యయత్నాలకు అధికార పార్టీదే బాధ్యత

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్సిఎల్) బాధితుల ఆత్మహత్యయత్నాలకు అధికార పార్టీదే బాధ్యత అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. అంతర్గాం మండలం ముర్మూర్ గ్రామానికి చెందిన చెరుకు తోట శ్రీనివాస్ అనే ఆర్ఎఫ్సిఎల్ బాధితుడు గత సంవత్సరం క్రితం ఆర్ఎఫ్సిఎల్ లో ఉద్యోగాల నియామకాల పేరుతో రామగుండం ఎమ్మెల్యే ప్రోద్బలంతో ఒక్కొ వ్యక్తి దగ్గర ఎమినిది లక్షల రూపాయలు చొప్పున తీసుకొని పర్మినెంట్ ఉద్యోగాలు ఇప్పిస్తాని నమ్మబలికి 800 మంది అమాయక నిర ఉద్యోగ యువల దగ్గర అన్యాయంగా డబ్బులు వసూలు చేసి ఉద్యోగాల నుంచి తొలగిస్తే అప్పు తీసుకొచ్చిన డబ్బులు కట్టలేక అయిన వారికి మోహం చూపించలేక మోసం చేసిన వారిని ఎదురించలేక బాధితులు ఆత్మహత్యలకు యత్నిస్తున్నారని అన్నారు. ఇప్పటి వరకు పది మంది వరకు ఆత్మహత్యలకు యత్నించారని, ఇంకా ఎంత మందిని పొట్టన పెట్టుకుంటారని, వీరందరి చావు కల్లారా చూసే దాకా బాధితులకు న్యాయం చేయరా అని అన్నారు. నవ నిర్మాణ సభలో ఆర్ఎఫ్సిఎల్ బాధితులకు అండగా ఉంటా అన్నావు, కడుపులో పెట్టుకొని చూసుకుంటా అన్నావు కదా, కడుపులో పెట్టుకొని చూసుకోవడం అంటే కనపడకుండా ప్రాణాలు తీయడమేనా అని ప్రశ్నించారు. ఆర్ఎఫ్సిఎల్ బాధితులకు తిరిగి వెంటనే డబ్బులు ఇవ్వాలని, లేకపోతే పోరాటం చేస్తామని, ఆర్ఎఫ్సిఎల్ బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు బాధితుల పక్షాన పోరాడుతూనే ఉంటానని హెచ్చరించారు.

# జిల్లా గ్రంథాలయ కేంద్రంను సందర్శించిన బిఎస్పి నియోజక వర్గ ఇన్‌ఛార్జి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా గ్రంథాలయంను బహుజన సమాజ్ పార్టీ పెద్దపల్లి నియోజక వర్గ ఇన్‌ఛార్జి దాసరి ఉష శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ యువత భవిష్యత్ మొత్తం యువతరం మీద ఆధారపడుందని, అలాంటి యువకులకు సౌకర్యాలు కల్పించడం లేదని, పెద్దపల్లి జిల్లా గ్రంథాలయంలో కనీస సౌకర్యాలు లేక యువతీ, యువకులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మరీ ముఖ్యంగా కేవలం ఒకటే టాయిలెట్ మాత్రమే ఉందని, పురుషులకు అసలు టాయిలెట్స్ లేవని, కిటికీలకు తలుపులు లేక దోమలతో ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే ద ఓమ తెరను ఏర్పాటు చేయాలని, ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున వారికి కనీసం ఫ్యాన్ సౌకర్యం కూడా లేదని, ఇలాంటి ఇబ్బందితో యువకులు ఏ విధంగా విద్యపై దృష్టి పెడతారని, బిఎస్పి తమవంతు సహాయంగా యువతీ యువకుల కోసం కూలర్లు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నియోజక వర్గ ఉపాధ్యక్షులు నార్ల గోపాల్ యాదవ్, నియోజక వర్గ కోశాధికారి ఎండి.రియాజ్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు రామిళ్ల శరద, బివిఎఫ్ టీం రాజ్‌కుమార్, కర్ల రజనీకాంత్, గుడికందుల సాయి తదితరులున్నారు.

# కల్వర్టు నిర్మాణానికి మోక్షమెప్పుడో...

ముస్తాబాద్, ప్రభాతవార్త :



చిప్పలపల్లి గ్రామం నుండి గోపాల్‌పల్లెకు వెళ్ళే ప్రధాన రహదారిలో గల మానేరు కెనాల్‌పై గల కల్వర్టు ప్రమాదకరంగా మారింది. ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి డబుల్ రోడ్డు వేసి ఏళ్ళు గడుస్తున్నా కెనాల్‌పై కల్వర్టు మాత్రం మోక్షం కలగడం లేదు. వాహనదారులు డబుల్ రోడ్డుపై ప్రయాణిస్తూ మూలమలుపు దాటగానే ఆకస్మికంగా సింగిల్ రోడ్డుతో కూడిన కల్వర్టు ఉండడం కల్వర్టుకు ఇరువైపుల ప్రహరీ ఎత్తుగా లేకపోవడం సరైన సూచికల బోర్డులు కడా లేకపోవటంతో ప్రయాణికులు ప్రమాదాల బారినపడుతున్నారు. ఎల్లారెడ్డిపేట్, గంభీరావుపేట, తంగళపల్లి మూడు మండలాలకు లింక్ రోడ్డు కావడంతో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు నడుస్తుంటాయి. ఇకముందు ప్రయాణికులు ప్రమాదాల బారిన పడకముందే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి డబుల్ రోడ్డుకు తగ్గట్లుగా నూతన కల్వర్టు నిర్మాణం చేపట్టాలని ఆ ప్రాంత ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

# ప్రభుత్వం వైఫల్యం వల్లనే బాల్‌రెడ్డి మృతి

**- కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత కేకే మహేందర్‌రెడ్డి**

తంగళపల్లి, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వల్లనే బాల్‌రెడ్డి మృతిచెందాడని కేకే మహేందర్‌రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బాల్‌రెడ్డి కుటుంబ సభ్యులను సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత కేకే మహేందర్‌రెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా కేకే మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. నేరెళ్ళ ఘటన నుండి ఇంకా గుణపాఠం నేర్చుకోకపోవడం సిగ్గుచేటన్నారు. అధికారులకు కూడా ఇసుక వ్యవహారంలో ప్రమేయం ఉందనే సందేహం కలుగుతుందని ఆరోపించారు. నగరం నడిబొడ్డున ఇసుక డంప్‌లను అధికారులకు చూపించిన కూడా వాటిపై చర్యలు తీసుకోకపోవడం హేయమైన చర్య అని అన్నారు. ప్రభుత్వంపైన ఉన్న అనుమానాన్ని నివృత్తి చేసుకునే అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇసుక వాహనం ఢీకొని చనిపోయిన బాల్‌రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మృతుని కుటుంబానికి 25 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికార యంత్రాంగంపై పటిష్ఠ చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

వేములవాడ, ప్రభాతవార్త :

అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని వేములవాడ ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నర్సులు అందరికీ మెడికల్ సూపరిండెంట్ శుభాకాంక్షలు తెలిపారు. నర్సుల దినోత్సవం ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టినరోజు సందర్భంగా ఆమె చేసిన సేవలను గుర్తు చేసుకొని అందరూ ఆమె అంత గొప్ప స్థాయిలో ఉండాలని ఆశించారు. ఆసుపత్రిలో పనిచేసే నర్సులు వారు అందించే వైద్య సేవలను గుర్తించి చిరు సత్కారం అందజేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇంకా మంచి సేవలను అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరిండెంట్ మహేష్‌రావు, డాక్టర్లు దీప్తి, అనిల్ కుమార్, సంతోష్‌చారి, వెంకట భరణి, రత్నమాల, ప్రణతిరెడ్డి, ప్రీతి, ఆఫీస్ సూపరిండెంట్ నాగరాజు, హెడ్‌నర్సు స్టెల్లా, స్టాఫ్ నర్సు భాగ్య, అరుణ్ సాయి, దివ్య, బాలకిషన్, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.






## బియ్యం వితరణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని 36వార్డు సుందరయ్యనగర్ సిక్ వాడ్‌కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన రంజిత్ సింగ్ పిల్లి కౌర్ కూమారుడు యువరాజ్ సింగ్ వివాహానికి 50 కిలోల బియ్యం వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేశ్, కొక్కుల నర్సయ్య, మల్లేశం, అంబాదాస్, నుపూరి ప్రకాష్, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన బెటాలియం కమాండెంట్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా అర్బన్ పరిధిలోని సర్దాపూర్ 17 బెటాలియంలో చలివేంద్రం కమాండెంట్ సుబ్రమణ్యం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ ఎండకాలం దృష్ట ప్రజల దహార్తిని తీర్చేందుకు చలి వేంద్రం ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులు, బాటసారులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలు బలిగొన్న ఇసుక వాహనం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనం యువరైతు ప్రాణాలను బలిగొంది. రైస్ మిల్లు నుండి ద్విచక్ర వాహనంపై తిరిగి తంగళపల్లి మండలం సారంపల్లి గ్రామ శివరులో అక్రమంగా తరలిస్తున్న పిక్ అప్ వాహనం డీకొట్టడంతో అక్కడికక్కడే ప్రాణాలను కొల్పయాడు. స్థానికుల వివరాల ప్రకారం తంగళపల్లి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన రైతు గట్టు బాల్ రెడ్డి ధాన్యాన్ని రైస్ మిల్లుకు తరలించి తేమ శాతం ఎక్కువగా వచ్చిందని చెప్పడంతో బాల్‌రెడ్డి మిల్లుకు వెళ్లి తిరిగి వస్తుండగా గురువారం రాత్రి సారంపల్లి శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనం డీ కొట్టడంతో తలపై నుండి వెళ్లడడంతో బాల్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య ఉమా, ఇద్దరు అమ్మయిలు రుత్విక, సాత్విక ఉన్నారు.

**- ఆగ్రహించిన మృతిని బంధువులు గ్రామస్తులు**

**- అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోక**



రోడ్డ ప్రమాదంలో మృతి చెందిన బాల్ రెడ్డి కుటుంబ బంధువులు అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళన నిర్వహించారు. పోలీస్ జోక్యం చేసుకొని అదపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# అమ్మవార్ల అనుగ్రహంతో శంభునిపల్లి గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలి





## - విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** భూ లక్ష్మి మహా లక్ష్మి అమ్మవార్ల అనుగ్రహంతో శంభునిపల్లి గ్రామ ప్రజలు సుబిక్షంగా ఉండాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట మండలంలోని శంభునిపల్లి గ్రామంలో భూ లక్ష్మి మహా లక్ష్మి బొడ్రాయి ప్రతిష్ట వేడుకల్లో విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

## గ్రామ దేవతల దయతో గ్రామ ప్రజలు పాడిపంటలతో సుఖంగా ఉండాలి : ఎమ్మెల్యే ఈటల

గ్రామ దేవతల దయతో శంభునిపల్లి గ్రామ ప్రజలు పాడి పంటలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. జమ్మికుంట మండలంలోని శంభునిపల్లి గ్రామంలో భూ లక్ష్మి మహా లక్ష్మి బొడ్రాయి ప్రతిష్ట వేడుకల్లో ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

# అల్ఫోర్స్‌లో ఘనంగా సుందరకాండ హనుమన్ మహాయజ్ఞం ప్రారంభం



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** భగవంతుని ఆరాధన చాలా విశిష్టమైనదని, చాలా విజయాలు సిద్ధిస్తాయని తద్వారా సుఖవంతమైన జీవనాన్ని కొనసాగించవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలుర ఎసి రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో వైభవంగా ఏర్పాటు చేసినటువంటి సుందరకాండ హనుమన్ మహాయజ్ఞం ప్రథమ రోజు పూజకు ప్రధానకర్తగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు ప్రాంగణంలో శ్రీ బాలహనుమన్ ఆలయంలో మూలవిరాట్టుకు విశేష పూజలు నిర్వహించి శాస్త్రోక్తంగా వేడుకలు ప్రాంరంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు పూజ కార్యక్రమాలను నిర్వహించాలని, విశ్వశ్రేయస్సుకై కృషి చేసి అగ్రగామిగా నిలవడమే సమాజ అభివృద్ధికై చేయూత నివ్వాలని కోరారు. ప్రత్యేకంగా ఆంజనేయస్వామి పూజలు చాలా ప్రత్యేకత గలవని, సకల బాధలయందు కష్టాల చెర నుండి విముక్తి కల్పించి నూతన జీవితానికి పునాది వేస్తుందని చెప్పారు. కొండగట్టు అంజనేయస్వామి ఆశీస్సులతో వేదబ్రహ్మణుల మార్గదర్శకమున మూడు రోజులపాటు విశేషంగా పూజలు ఘనంగా వివిధ ద్రవ్యాలతో వేడుకగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. మొదటి రోజు పూజలో భాగంగా భగవత్ అనుజ్ఞ, విశ్వక్‌సేవ ఆరాధన, పుణ్యవచనం, రక్షభంధనం, ఆచార్య రుత్విక్ వర్ణం, మండలారాధన, కుంభ డింభ ఆరాధన, సుందరకాండ పారాయణ్, హోమం ప్రారంభించడం, పఠనం నిర్వహించడం జరిగిందని చెప్పారు. హనుమాన్ దీక్షాపరులు అధిక సంఖ్యలో హాజరై హనుమాన్ చాలీసా 11 సార్లు సామూహికంగా పఠించారని, భజనలతో భక్తి వాతావరణాన్ని పెంపొందించారు. విచ్చేసిన దీక్షాపరులకు బిక్ష, భక్తులకు అన్నదానం నిర్వహించడం జరిగిందని చెప్పారు. శనివారం, ఆదివారం కూడా స్వామి వారి కార్యక్రమాలు విశేషంగా శ్రీమద్రామయణం పఠనం చాలా రమణీయంగా ఉంటుందని చెప్పారు.

# సీబీఎస్ఈ పదవ తరగతి ఫలితాల్లో మానేరు విద్యార్థుల సత్తా

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** సీబీఎస్ఈ పదవ తరగతి ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. ఫలితాల్లో కరీంనగర్ పద్మనగర్‌లోని మానేరు సెంట్రల్ స్కూల్(సీబీఎస్ఈ)కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకొని సత్తా చాటినట్లు మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి తెలిపారు. పాఠశాల నుంచి మొత్తం 39 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 38 విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు పేర్కొన్నారు. పాఠశాలకు చెందిన రిషిక శర్మ, రాహుల్ కాగట్‌లు అత్యధిక మార్కులను కైవసం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను శుక్రవారం ఆయన అభినందించారు. గత సంవత్సరం వెలవడీన సీబీఎస్ఈ ఫలితాల్లో సైతం మానేరు విద్యార్థులు అద్వితీయ మార్కులను కైవసం చేసుకొన్నారన్నారు. ఇటీవల వెల్లడైన స్టేట్ బర్డు ఇంటర్, టెన్త్ ఫలితాల్లో సైతం మానేరు విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంక్‌లను కైవసం చేసుకొన్నారన్నారు. సెమ్స్ ఒలంపియాడ్ 2022లో మానేరు సెంట్రల్ స్కూల్‌కు చెందిన విద్యార్థి రోజర్ ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్‌ను కైవసం చేసుకొన్నట్లు తెలిపారు. విద్యార్థులను విద్యాసంస్థల డైరెక్టర్‌లు కడారి సునీతారెడ్డి, కడారి కృష్ణారెడ్డి, కడారి శ్వేతారెడ్డిలతో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.





# సిబిఎస్ఈ 10వ, 12వ తరగతి ఫలితాల్లో అల్ఫోర్స్ విజయభేరి

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** శుక్రవారం ప్రకటించిన సిబిఎస్ఈ 10వ, 12వ తరగతి ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులను సాధించి జాతీయ స్థాయిలో ప్రతిభ చాటారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్‌లో 10వ, 12వ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 10వ తరగతి ఫలితాలలో జె.వామిక 500 మార్కుల గాను 495 మార్కులతో రాష్ట్రస్థాయి కీర్తిని సాధించిందని, ఎన్.అనిరూద్‌సాయి 492, బి.శ్రీహిత 487, ఏ.శివాశ్రిత 487 మార్కులు, 73 మంది విద్యార్థులు 40కిపైగా మార్కులు సాధించారని హర్షం వ్యక్తం చేశారు. 12వ తరగతి ఫలితాలలో పి.వేదవిష్ణు 500 మార్కులకు గాను 486 మార్కులు, డి.అశ్వితరెడ్డి 484, షికారి చందన 478, ఆర్.సూహాసిత 473, నిషాంత్‌పోర్వల్ 471, 30 పై విద్యార్థులు 400కు పైగా మార్కులు సాధిచండం ఒక గొప్ప అధ్యాయమని సంతోషం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో ప్రశంసానీయ ఫలితాలను సాధించిన విద్యార్థులందరికీ ఘనంగా సన్మానం చేశారు. ఈ అఖండ విజయాలకు చేయూతను ఇచ్చిన తల్లిదండ్రులకు, అహర్నిశలు చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# అధైర్యపడొద్దు

## - అండగా ఉంటా.. మంత్రి ప్రశాంత్‌రెడ్డి - రోడ్డు ప్రమాద బాధితులకు పరామర్శ





**చందుర్తి, ప్రభాతవార్త:** రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన కొంతమంది కుటుంబాలు పెద్దగుట్ట (బడా పహాడ్) దర్శనానికి వెళ్తుండగా గురువారం అర్ధరాత్రి వారు ప్రయాణిస్తున్న డిసిఎం(వ్యాన్) చందూరు మండల శివారులో బోల్తాపడడంతో తీవ్ర గాయాలు కాగా క్షతగాత్రులను శుక్రవారం ఓడ్డు భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. రోడ్డు ప్రమాదం జరిగి చాలామందికి తీవ్ర గాయాలు కాగా విషయం తెలుసుకున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి క్షతగాత్రులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. అలాగే కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇచ్చారు. బాధితుల అవసరాల కోసం తక్షణ సాయంగా లక్ష రూపాయలు మంత్రి అందజేశారు. మంత్రి వెంట రుద్రంగి వైస్ ఎంపీపీ భూమయ్య, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తిరుపతి తదితరులు ఉన్నారు.

# సిబిఎస్ఈ పదవ తరగతి ఫలితాల్లో పారమిత విద్యార్థుల అద్భుత ప్రతిభ



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** శుక్రవారం విడుదలైన సిబిఎస్ఈ పదవ తరగతి ఫలితాల్లో వరుసగా రెండవ సంవత్సరంలో కూడా పారమిత విద్యార్థులు అబ్బురపరిచే ఫలితాలు సాధించారు. పారమిత హెరిటేజ్ స్కూల్‌లో చదువుకున్న శ్రీనిజారెడ్డి 500 మార్కులకు గాను 495 మార్కులు సాధించి 99 శాతం అత్యుత్తమ ప్రతిభ కనబర్చింది. పారమిత హెరిటేజ్ పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించింది. దేశవ్యాప్తంగా 34.80 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 93.12 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. సిబిఎస్ఈ 12వ తరగతి విభాగం ఫలితాలలో పీసీఎమ్ విభాగంలో తేజేవ్వర్ 500 మార్కులకు గాను 478 మార్కులతో, వన్షిత 91.2%, హర్షవర్ధన్ 90.6, పీసీబీ విభాగంలో స్ఫూర్తి 93.6%, పల్లవి 92.6%, బీఈఏ విభాగంలో మధుమోహన్ 90.80% మార్కులతో విశేష ప్రతిభ కనబర్చారు. దేశవ్యాప్తంగా 12వ తరగతి విభాగంలో 16.6 లక్షల మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 87.33% విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. విశేష ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనుకర్‌రావు, రాకేష్ ప్రసాద్, రస్మిత, వినోదారావు, వియుఎం ప్రసాద్, హన్మంతరావు, ప్రిన్సిపాల్ సంజయ్ భట్టాచార్య, పినాకిల్ హెడ్ గోపికృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

## బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించిన మక్కాన్‌సింగ్

**పాలకుర్తి, ప్రభాతవార్త:** జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ శుక్రవారం వేంనూర్ గ్రామంలో ఇటీవల పాము కాటుకు గురై మృతి చెందిన బాకి జయ కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాకి జయ ఇటీవల ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్నండగా పాముకాటుకు గురై చనిపోయింది. ఈ నేపథ్యంలో మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అమె కుటుంబ సభ్యులను ఓదార్చి ఉపాధి హామీకి సంబంధించిన ఇన్సూరెన్స్ అమలుపై అధికారులతో మాట్లాడారు. ఆయన వెంట పలువురు గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



# కరోనా టైంలో నర్సుల సేవలు గొప్పవి

- మాతా శిశు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ రాములు





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కరోనా సమయంలో నర్సుల సేవలు చాలా గొప్పవని,వారు అందించే సేవలు వెలకట్టలేనివని మాతా శిశు కేంద్రం జిల్లా ఆసుపత్రి సూపరిండెంటెంట్ రాములు అన్నారు.శుక్రవారం మాతాశిశు జిల్లా ఆసుపత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం వేడుకలు జిల్లా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ పిఎంపి అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సుల వృత్తికి ప్రతీక అయిన ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రతిజ్ఞ చేశారు.అనంతరం 12 మంది విశిష్ట నర్సులకు,నర్సింగ సూపరిండెంటెంట్లు లక్ష్మి,ఫ్లోరెన్స్‌లకు విశిష్ట నర్సుల అవార్డులతో,ఆసుపత్రి సూపరిండెంటెంట్ రాములు,రాజగోపాల చారిలను జిల్లా సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్,సంఘ ప్రతినిధులు సన్మానించారు.అనంతరం సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ కన్నవాళ్లు కట్టుకున్న వాళ్లు వదలివెళ్లిన కరోనా సమయంలో స్టాఫ్ నర్సులు,హెడ్ నర్సులు,నర్సింగ్ సూపరింటెండెంట్స్ ,ఎఎన్ఎంలు, తమకు కోవిడ్ సోకినా భయపడక జిల్లాలో వందలాదిమందిని ఆరోగ్యంగా ఇంటికి వెళ్లేలా చేశారని కొనియాడారు.గత ప్రభుత్వాల హయంలో కనీస గుర్తింపు లేకుండా ఉన్న నర్సులకు తెలంగాణ ప్రభుత్వం నర్సింగ్ ఆఫీసర్లుగా గుర్తించడంతో ప్రజల్లో నర్సులకు గౌరవ హోదా లభించిందన్నారు.జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజి,నర్సింగ్ కాలేజి ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు.వచ్చే పిఆర్‌సిలో నర్సింగ్ ఆఫీసర్ల వేతనాలు రెండింతలు పెంచాలని,కాంట్రాక్టు,అవుట్ సోర్సింగ్ నర్సుల,పిఎంపి అధ్యక్షుడు రాజగోపాల్ చారి మాట్లాడుతూ పిఎంపి సీనియర్ సిటిజన్స్ సంఘాల ఆధ్వర్యంలో గత 20 ఏళ్లుగా నర్సింగ్ దినోత్సవంలు జరుపుతూ వారి సేవలను గౌరవిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, పిఎంపి అధ్యక్షుడు రాజ్‌గోపాల్‌చారి,ఆర్ఎంఒ శ్రీధర్, నర్సింగ్ సూపరింటెండెంట్లు లక్ష్మి,ఫ్లోరెన్స్, హెడ్ నర్సు దేవిక, సిసిహెచ్, వసంత్, మేల్, ఫీమేల్ స్టాఫ్ నర్సులు, ఆసుపత్రి సిబ్బంది,సీనియర్ సిటిజన్స్ పిఎంపి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 20 ఏళ్లకు వనం వీడి.. జనంలోకి

- పోలీసులకు లొంగిపోయిన మావోయిస్టు జ్యోతక్క
- శివంగాళపల్లికి చెందిన నేరేళ్ల జ్యోతి - ముగిసిన మావోయిస్టు జ్యోతక్క
- ధర్మారంకు చెందిన మరోకరు అజ్ఞాతంలోకి



**కోనరావుపేట,ప్రభాతవార్త:** 20 ఏళ్లుగా సీపీఐ మావోయిస్టు పార్టీలో పని చేసిన నేరేళ్ల జ్యోతి అలియాస్ శివంగాళపల్లి జ్యోతక్క పోలీసులకు ఎదుట లొంగిపోయింది. ఇంతకాలం మావోయిస్టు పార్టీలో ఆయా హోదాల్లో పని చేసి, వ్యక్తి గత కారణాలతో వనం వీడి జనజీవన స్రవంతి కలిసిపోయింది. కోనరావుపేట మండలం శివంగాళపల్లి గ్రామానికి చెందిన నేరేళ్ల భూదవ్వ-నర్సయ్యల కూతురు జ్యోతి. తండ్రి నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందగా, తల్లి భూదవ్వ వృద్ధప్యంలో అనారోగ్యంతో బాధపడుతుంది. దీంతో తల్లికి దగ్గర కావాలని పోలీసుల ముందు లొంగిపోయింది. సిరిసిల్లలో ప్రభుత్వం జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుకున్న జ్యోతి,విప్లవ గీతాలకు ఆకర్షితులై, మావోయిస్టు కార్యకాలపాల్లో చురుకుగ్గా పాల్గొంది.2004లో సీపీఐ మావోయిస్టు పార్టీలో చేరిన జ్యోతక్క 2023లో పోలీసుల ఎదుట లొంగిపోయింది. 2005లో సంచలనం రేపిన మానాల ఎన్‌కౌంటర్ తర్వాత ఇక్కడి నుంచి ఆదిలాబాద్ జిల్లా మంగి దళంలో చేరి, అంచెలంచెలుగా పార్టీలో కేడర్ పెంచుకుంది. పార్టీలో ప్రెస్ కమిటీ సభ్యురాలుగా పని చేస్తూ, అదే పార్టీకి చెందిన ఎర్రగొల్ల రవి అలియాస్ దినేష్‌ను వివాహం చేసుకుంది.కాగా జ్యోతి 20 ఏళ్ల పాటు మూడు రాష్ట్రాల్లో పని చేసింది. మూడు రాష్ట్రాల్లో ఎక్కడ ఎన్‌కౌంటర్ జరిగిన, ఆ ఘటనలో మహిళలు మృతి చెందితే చాలు కోనరావుపేట మండలం ఉలిక్కిపడేది. ఎందుకంటే ఆ ఎన్‌కౌంటర్‌లోజ్యోతి ఉందా అనే అనుమానాలు తలెత్తెవి. కాగా కొన్ని సందర్భాల్లో ఎన్‌కౌంటర్‌లో జ్యోతి పేరుగల మహిళ చనిపోతే చాలు శివంగాళపల్లి జ్యోతక్క మృతి చెందినట్లు వార్తలు గుప్పుమనేవి. పలు సందర్భాల్లో పోలీసులు సైతం జ్యోతక్క కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు లొంగిపోవాలని ప్రయత్నాలు చేశారు. అంతేకుండా కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, మందులతో పాటు దుస్తులను అందజేశారు. అయితే పలుమార్లు మారు వేషంలో గ్రామానికి వచ్చి కుటుంబ సభ్యులను కలిసివెళ్లేదని అప్పట్లో ప్రచారం జరిగింది. కోనరావుపేట మండల కేంద్రంలోని బస్టాండ్‌లో జ్యోతక్కను చూసినట్లు ప్రత్యక్ష సాక్షులు ప్రసారం సాగింది. ఇప్పటికి జ్యోతి ఇరువై ఏళ్లకు మావోయిస్టు పార్టీ నుంచి బయటకు రావడంతో మండల ప్రజలతో పాటు పోలీసుల సైతం ఊపిరి పీల్చుకున్నారు. అదేవిధంగా ధర్మారం గ్రామానికి చెందిన చంద్రయ్య అనే వ్యక్తి సైతం పార్టీలోనే ఇంకా కొనసాగుతున్నాడు. ఇప్పటికి వరకు నేరేళ్ల జ్యోతి అలియాస్ శివంగాళపల్లి జ్యోతక్క ప్రస్థానం ముగిసింది. ఏదిఏమైనా ఇరువై ఏళ్ల పార్టీలో ఆయా హోదాల్లో పని చేసి జ్యోతక్క లొంగిపోవడంతో మండలంలో చర్చనీయాంశంగా మారింది.

# మరణించిన వారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గుజ్జుల

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలో చిన్న కొమిరె గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు తొట్ల రాయ కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఓదెల గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు గోశెట్టి సురేష్ కొరకు కొద్ది రోజుల క్రితం పక్షవాతం రాగా, వారి ఇంటికి వెళ్ళి సురేష్ ను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని వారిని ఓదార్చి వారికి 5వేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె సంజీవ రెడ్డి, ఓదెల మండల పార్టీ అధ్యక్షులు శనిగరపు రమేష్, బిజెయం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి పుల్లూరి పృథ్వీరాజ్, ఎర్రవెల్లి అనిల్ రావు, బిక్షపతి, కుమార్, శివ, అంజి, సమ్మయ్య, నాగుల రమేష్, సతీష్, మల్లేష్, రాజేందర్, మహేందర్, రవి, కిరణ్, శివ సాయి, మహి, జైపాల్ పాల్గొన్నారు.



# చీఫ్ మినిస్టర్ కప్ 2023 సన్నాహక సమావేశం



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** జూలపల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో చీఫ్ మినిస్టర్ కప్ 2023 సన్నాహక సమావేశం శుక్రవారం జరిగింది. ఎంపిపి కూసుకుంట్ల రమాదేవి రాంగోపాల్ రెడ్డి, జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ నెల 15, 16, 17 తేదీల్లో జూలపల్లిలోని బాయ్స్ హైస్కూల్ క్రీడా మైదానంలో అథ్లెటిక్స్ విభాగంలో 100, 400 మీటర్ల పరుగు పందెం, అలాగే కోకో, కబడ్డీ, వాలీబాల్, ఫుట్ బాల్ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జూలపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న 16 నుంచి 36 సంవత్సరాల వయస్సు ఉన్న క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ప్రతిభను కనబరచాలని అన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన వారికి మెడల్స్ అందించడం జరుగుతుందని తెలిపారు. అలాగే వారిని జిల్లా స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని చెప్పారు. జిల్లా స్థాయిలో ఈ నెల 22, 23, 24 తేదీల్లో క్రీడలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే రాష్ట్ర స్థాయిలో ఈ నెల 28 నుంచి 31 వరకు క్రీడలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ స్థాయిలో ఉన్న క్రీడాకారుల్లోని ప్రతిభను ప్రోత్సహించడానికి ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు జూలపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల పిఈడి టీచర్ ఎ.సురేష్‌ను 9440562832 నెంబర్‌లో సంప్రదించి, నమోదు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ జయశ్రీ, ఎంపిడిఒ వేణుగోపాల్ రావు, ఎంపిఒ కిరణ్, పిఈడి సురేష్ తదితరులున్నారు.

# భూమి పత్రాలు ఫోర్జరీ చేశారని కలెక్టరేట్ ఎదుట ఆత్మహత్యకు యత్నం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తన భూమి పత్రాలను ఫోర్జరీ చేశారని ధర్మారం మండలం బొట్లవనపర్తి గ్రామానికి చెందిన రామచంద్ర రావు పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు శుక్రవారం ఆత్మహత్యకు యత్నించాడు. ఫోర్జరీ విషయంపై ఫిర్యాదు చేసేందుకు పెద్దపల్లికి రాగా, తనను అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని మనస్థాపంతో పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. రామ చంద్రా రావుకు తీవ్రమైన కాలిన గాయాలు కాగా హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుంచి కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉందనే అక్కడి వైద్యులు తెలిపారు. పెద్దపల్లి సిఐ ప్రదీప్ కుమార్, ఎస్ఐ మహేందర్ యాదవ్ సంఘటన స్థలానికి పరిశీలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అన్నదమ్ముల మధ్య భూ వివాదం ఉందని, ఇందులో పత్రాలను అధికారులు ఫోర్జరీ చేసినట్లుగా రామచంద్రా రావు ఆరోపిస్తున్నారు.



# బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుని పరామర్శ



**గోదావరిఖని, ప్రభాతవార్త:** గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ గోదావరిఖని తిలక్‌నగర్‌కు చెందిన బిజెపి నాయకులు మల్లేష్ యాదవ్‌ను ఆయన నివాసంలో పెద్దపల్లి మాజీ ఎంపీ, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ వివేక్ వెంకట స్వామి, మాజీ ఆర్టీసీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ శుక్రవారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, ఆయన త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. వారి వెంట బిజెపి నాయకులు దుబాసి మల్లేష్‌తోపాటు పలువురున్నారు.

# నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం అందించిన బొద్దుల

**ఎలిగేడు,ప్రభాతవార్త :**
ఎలిగేడు మండల కేంద్రంలోని కోమండ్ల సత్యనారాయణ కూతురు సంజన వివాహం నిశ్చయముగా నిరుపేద కుటుంబ కావడంతో ఆర్థిక సహాయం అందించాలని కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మన్న కోరగా కేసీఆర్ సేవాదళం మండల అధ్యక్షుడు బింగి రాజు చేతుల మీదుగా పెళ్లిచీరతో పాటు ఆర్థిక సహాయాన్ని అందించారు. అడిగిన వెంటనే ఆర్థిక సాయం అందించిన లక్ష్మణ్‌కు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం పెద్దపల్లి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్, ఉపాధ్యక్షుడు నాగరాజు,మండల కార్యదర్శి రాయలేని శ్రీనివాస్, మండల శ్రీశైలం,వెంకటేశం,బత్తిని మహేష్‌లు పాల్గొన్నారు.



## క్రీడాకారులకు పండ్లు పంపిణీ



**చందుర్తి, ప్రభాతవార్త :**
రుద్రంగి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో సమ్మర్ క్యాంప్‌లో భాగంగా వాలీబాల్ క్రీడాకారులకు గురువారం బీఎస్పీ మండల అధ్యక్షులు కట్కూరి శంకర్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమ్మర్ క్యాంప్‌లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి దేశవేని భూమేశ్, గ్రామశాఖ అధ్యక్షులు కాదాసు మహేందర్, సెక్టార్ కార్యదర్శి పోసు తిరుపతి, నాయకులు కట్కూరి రమేశ్, వ్యాయామ ఉపాధ్యాయులు సుంచు అనిల్ కుమార్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సిబిఎస్ఇ ఫలితాలలోనవోదయ విజయ దుందుబి

**చొప్పదండి ప్రభాతవార్త:**
చొప్పదండి పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయంలోని 10వ, 12వ తరగతి సిబిఎస్ఇ వార్షిక ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించి విజయ దుందుబి మోగించారని ప్రిన్సిపాల్ పి. మంగతయారు తెలిపారు. గత 10 సంవత్సరాల నుండి అత్యుత్తమ ఫలితాలను సాధిస్తూ అదే స్ఫూర్తితో విజయ పరంపర కొనసాగుతుందని తెలిపారు. 12వ తరగతి ఫలితాలలో మహేష్ బోయిని 482/500, మానస మార్తడ్ 460/500, అక్షయకూమర్ బండ్ల 459/500 పదవ తరగతి వార్షిక ఫలితాలలో శ్రీవర్ధన్ చిట్యాల 485/500, శ్రీకర్ గంగిశెట్టి 482/500, రిషివర్ధన్ అనగండ్ల 481/500, సాయి విశ్వతేజ్ పటేల్ 481/500, విద్వత్ కల్వ 481/500 మార్కులు సాధించారని తెలిపారు. పిటిసి సభ్యులు విద్యాలయ ప్రిన్సిపాల్‌ను సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

## మండల స్థాయి సీఎం కప్ పోటీలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త :**
మండల స్థాయి సీఎం కప్ పోటీలు ఈ నెల 15 నుండి 17 వరకు జరగనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ క్యాంప్ గ్రౌండ్‌లో జరిగే పోటీలకు 15 నుండి 36 ఏళ్ల యువతి యువకులు అర్హులని వివరించారు. వాలీబాల్ కబడ్డీ, ఖోఖో ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ 100 మీటర్లు రన్నింగ్ 400 మీటర్లు రన్నింగ్ క్రీడలు ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 14లోపు వ్యాయామ ఉపాధ్యాయులు శ్యాంసుందర్ 9963869512, శ్రీనివాస్ 9704642578, భాను 9885598502, నరేష్ 9494355220లను సంప్రదించాలని పేర్కొన్నారు.

## సిఎం కెసిఆర్ పాలనలో ప్రతి ఒక్కరికి కష్టాలే

**ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైన కెసిఆర్ ప్రభుత్వం**
**కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కార్యదర్శులను రెగ్యులైజ్ చేస్తాం**
**అవార్డులతో ప్రభుత్వానికి పేరు**
**మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
కెసిఆర్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమైందని మహిళా కాంగ్రెస్ జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు,మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి ఆరోపించారు.రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులుగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెలో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో సమ్మె చేస్తున్న పంచాయతీ జూనియర్ కార్యదర్శులకు శుక్రవారం తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ పంచాయతీ జూనియర్ కార్యదర్శులు చేస్తున్న సమ్మె న్యాయబద్ధంగా ఉందని,తెలంగాణ రాష్ట్రం వస్తే సమ్మెలు,ధర్నాలు ఉండవని పేర్కొన్న బిఆర్ఎస్ ప్రభుత్వం గత 15 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కార్యదర్శులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం మొద్దునిద్ర పోతుందని ఎద్దేవా చేశారు.జూనియర్ కార్యదర్శుల సమ్మెకు కాంగ్రెస్‌పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు.చాలీచాలనీ జీతాలలో కాలం వెళ్లబుచ్చుతున్నారని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే జూనియర్ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తామని,అది కాంగ్రెస్ పార్టీ విధానమని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం గత 8 ఏండ్లుగా ఉద్యోగాలు కల్పించడంలో విఫలం అయిందని లక్షలాది నిరుద్యోగుల సమస్యల వల్ల పంచాయతీ జూనియర్ కార్యదర్శుల పోస్టులకు డిగ్రీ,బిటెక్,యంఎ,పీజిలు ఉన్న తమ కుటుంబాన్ని పోషించుటకు పెద్ద పెద్ద చదువులను దారపోశారని వారిని ప్రభుత్వం చిన్న చూపు చూడడం సరికాదన్నారు.గ్రామాల్లో కార్యదర్శులు చేసిన కార్యక్రమాలతోనే జాతీయ స్థానంలో రాష్ట్రానికి 79 అవార్డులు వచ్చాయని గుర్తుచేస్తూ అవార్డులు మీకు అభియోగాలు కార్యదర్శులకా అని ప్రభుత్వం తీరుపై విజయలక్ష్మి మండిపడ్డారు.వరంగల్ జిల్లా నర్సంపేటలో సోని అనే జూనియర్ కార్యదర్శి ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆమెకు ఆత్మశాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గాజుల రాజేంధర్,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ముంజాల రఘువీర్‌గౌడ్,యూత్ నాయకులు కాలేరు నాగేంద్ర,సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## జూలపల్లి లో చీఫ్ మినిస్టర్ 2023 సన్నాహక సమావేశం

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



జూలపల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో చీఫ్ మినిస్టర్ కప్ 2023 సన్నాక సమావేశం శుక్రవారం ఎంపీపీ కూసుమట్ల రమాదేవి,జూలపల్లి బొద్దుల లక్ష్మణ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ,జడ్పీటీసీలు మాట్లాడుతూ మే 15,16,17 తేదీలలో జూలపల్లి బాలుర హై స్కూల్ క్రీడా మైదానంలో అథ్లెటిక్ విభాగంలో 100 మీటర్లు రన్నింగ్ కోకో కబడ్డి వాలీబాల్ ఫుట్బాల్ క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు. 16 సంవత్సరాల నుండి 36 సంవత్సరాలు ఉన్న క్రీడాకారులు మండల స్థాయిలో గెలిస్తే జిల్లా స్థాయికి ఎంపిక కాబడతారని తెలిపారు. జిల్లా స్థాయిలో 22,23,24 తేదీలలో రాష్ట్రస్థాయిలో 28 నుండి 31 క్రీడలు జరుగుతాయని ఆసక్తి ఉన్న క్రీడాకారులు జూలపల్లి పీఈటి ఏ.సురేష్ 9440562832 సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జయశ్రీ,ఎంపీడీవో వేణుగోపాలరావు,ఎంపీఓ పిఈటి సురేష్‌లు పాల్గొన్నారు.

## నర్సుల సేవలు మరవరానివి



**ఎలిగేడు,ప్రభాతవార్త :**
రోగులకు వైద్యం అందించడంలో నర్సుల పాత్ర మరువలేనిదని ధూళికట్ట సర్పంచ్ గొల్లె కావేరి భూమేష్ అన్నారు. శుక్రవారం ప్రపంచ నర్సుల దినోత్సవం పురస్కరించుకొని ధూళికట్ట కంటి వెలుగు కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందికి ,నర్సులను సర్పంచి గొల్లె కావేరి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోనా సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు వైద్యం అందించిన నర్సుల పాత్ర మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి నిస్సి క్రిష్టినా,ఎంపీఓ అనిల్‌రెడ్డి,ఆశలు,అంగన్వాడి కార్యకర్తలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎలిగేడు ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దాసరి

**ఎలిగేడు,ప్రభాతవార్త :**
ఎలిగేడు ఎంపీపీ తానుపర్తి స్రవంతి మాతృమూర్తి రజని ఇటీవల అనారోగ్యానికి గురై గురువారం మరణించడంతో శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి వారి స్వగ్రామమైన నిట్టూరులో వీరి కుటుంబాన్ని పరామర్శించి,సంతాపం వ్యక్తం చేశారు. వీరి వెంట పెద్దపల్లి ఎంపీపీ బండారి స్రవంతి లతో పాటు టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న నిజాంబాద్ ఎంపి ధర్మపురి అరవింద్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన జట్టి రాజిరెడ్డి-మల్లవ్వల కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను శుక్రవారం ఆశీర్వదించిన నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్,జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రామగుండం ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**- ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గంలో ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నాని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని జవహార్‌లాల నెహ్రూ స్టేడియంలో ఏర్పాటు చేసిన సిసి కెమరాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైదానంకు వచ్చే వారు మైదానం వద్ద ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసిన క్రమంలో చోరీలు జరుగుతుండటంతో స్థానిక వాకర్స్ టీం, క్రీడాకారులు సిసి కెమరాలు ఏర్పాటు చేయాలని విన్నవించడంతో, వెంటనే సిసి కెమరాలను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## ఎమ్మెల్యే పరామర్శ

స్థానిక పరుశరాంనగర్‌కు చెందిన బోయిని మల్లేష ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా శుక్రవారం ఆయన ఇంటికి రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు దొంత శ్రీనివాస్, కొమ్ము వేణు, బాలరాజ్‌కుమార్, సిఐ ప్రసాద రావు, నాయకులు తోడేటి శంకర్ గౌడ్, నారాయణ దాసు మారుతి, బొడ్డు ర వీందర్, జెవి రాజు, కలువల సంజీవ్, నీరటి శ్రీనివాస్, వడ్డెపల్లి శంకర్, ఐ.సత్యం, దాసరి శ్రీనివాస్, జడ్సన్ రాజ్, బెందే నాగభూషణ్ గౌడ్, శ్రీధర్, పుర్మ శ్రీనివాస్, నామని శ్రీనివాస్, నీడ రమేష్, సురేష్, వాకర్స్ టీం సభ్యులున్నారు.

# పోటీల్లో పాల్గొనే వారు ఎంపిడిఓల వద్ద పేర్లు నమోదు చేసుకోవాలి

**- కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే చీఫ్ మినిస్టర్ కప్ 2023 క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తి గల క్రీడాకారులు, యువతీ, యువకులు ఎంపిడిఓ కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికి తీసి, వారిని మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం చీఫ్ మినిస్టర్ కప్ 2023ను మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్ పోటీలను మండల స్థాయిలో మే 15 నుంచి 17 వరకు నిర్వహించనున్నట్లు, మండల స్థాయిలో నిర్వహించి పోటీలకు అదనంగా స్విమ్మింగ్, బ్యాట్మెంటన్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్; మ్యాండ్ బాల్, అథ్లెటిక్స్ పోటీలను మండల స్థాయిలో విజేతలైన టీంలకు జిల్లా స్థాయిలో మే 22 నుంచి 24 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో మాత్రమే నిర్వహించే అదనపు క్రీడా పోటీలకు ఆసక్తి కలిగిన క్రీడాకారులను మండల స్థాయి నుంచి సెలెక్షన్ ద్వారా ఎంపిక చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన టీమ్‌లను అన్ని అంశాలలో క్రీడాకారులను రాష్ట్ర స్థాయిలో మే 28 నుంచి 31 వరకు నిర్వహించి పోటీలకు పంపడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడా పోఈలకు అదనంగా రాష్ట్ర స్థాయిలో లాన్ టెన్నిస్, షూటింగ్, జిమ్నాస్టిక్స్, ఆర్చరీ, హాకీ క్రీడల్లో ఎంపిక చేసిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలకు పంపుతామని కలెక్టర్ తెలిపారు. 15 నుంచి 36 సంవత్సరాల వయస్సు కలిగి పోటీలలో పాల్గొనే ఆసక్తి గల క్రీడాకారులు, యువతీ, యువకులు, ఎంపిడిఓల వద్ద పూర్తి వివరాలతో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# కన్న కూతురుని చంపిన కసాయి తండ్రి అరెస్టు

**- నిందితున్ని పట్టుకోవటంలో పోలీసుల కృషి అభినందనీయం**

**- సిఐ సతీష్**

మంథని - ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కన్న కూతురిని గొడ్డలితోనరికి చంపిన కసాయి తండ్రి గుండ్ల సదయ్యను శుక్రవారం మంథని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. వివరాలు ఈవిధంగా ఉన్నాయి. మంథని మండలం భట్టుపల్లి గ్రామానికి చెందిన గుండ్ల సదయ్య ఈనెల 11న తన కన్న కూతురు రజిత(10) సంవత్సరాల కూతురును గొడ్డలితో నరికి చంపిన తరువాత అదే గ్రామానికి చెందిన దూపం శ్రీనివాస్‌అనే వ్యక్తిపైన గొడ్డలితో దాడిచేశాడు సమాచారం అందుకున్న వెంటనే మంథని సిఐ సతీష్, ఎస్సై వెంకటేశ్వర్ సంఘటన స్థలానికి వెళ్లి నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు శు క్రవారం అరెస్టు చూపిన మంథని సిఐ సతీష్ మాట్లాడుతూ భట్లుపల్లి గ్రామానికి చెందిన గుండ్ల సదయ్య కూలీపని చేసుకుంటూ జీవిస్తున్నాడని అతని బార్య శ్రీలత 4,9,2022న కుటుంబ కలహాలతోనే ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత య చేసుకుందని ఆయన తెలిపారు. సదయ్యకు ఇద్దరు పిల్లలు కాగా కొడుకు ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తుండగా అతను సంపాదించిన డబ్బులతో మద్యం తాగుతూ జల్సాలకు పాల్పడేవాడని కొంతకాలంగా కొడుకు అంజి తన అవసరాలకు డబ్బునుఅడిగితే ఇవ్వటం లేదని కక్షపెంచుకున్న సదయ్య కొడుకు బయటకు వెళ్లిన తరువాత ఇంట్లో ఒంటిరిగా ఉన్న కూతురు రజితను గొడ్డలితో నరికి చంపివేశాడని తరువాత అవేశంగా పక్కనే ఉన్న కిరాణ దుకాణంకు వెళ్లి తనకు మందు తాగటానికి ఇవ్వాలని అడుగగా ఇవ్వకపోవటంతో అతనిపైన గొడ్డలితో దాడిచేశాడని ఆయన తెలిపారు. అప్పుడే అక్కడికి వచ్చిన కొడుకు అంజి తండ్రిచేతిలో గొడ్డలిని చూసి భయపడి ఇంట్లోకి వెళ్లేసరికి చెల్లులు రజితను చంపిన విషయం తెలుసుకున్నాడని గట్టిగా అరిచే సరికి కొడుకు పైన దాడికి రావటంతో తప్పించుకున్నాడని సిఐ తెలిపారు. మృతురాలు మేనమామ ఇచి ్చన ఫిర్యాదు మేరకు నిందితునిపైన కేసు నమోదు చేశామని అదేవిధంగా కిరాణదుకాణం యజమాని శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు హత్యాయత్నం కేసు నమోదు చేసి విచారణ జరిపి రిమాండుకు తరలించినట్లు ఆయన తెలిపారు. నిందితుడు గతంలో ఇదే గ్రామానికి చెందిన రాజేష్ అనేవ్యకి ్తపైన దాడిచేసిన సంఘటనలోకేసు నమోదైనదని ఆయన తెలిపారు. సంచలనం సృష్టించిన హత్యకేసులో నిందితున్ని పట్టుకోవటంలో చాకచక్యంగా వ్యవహారించిన మంథని ఎస్సై వెంకటేశ్వర్, రామగిరి ఎస్సై రవిప్రసాద్, ఎఎస్సై మల్లేశం, హెడ్‌కానిస్టేబుల్ కృష్ణనాయక్, కానిస్టేబుళ్ల సురేందర్, కిరణ్, కోర్టు కానిస్టేబుల్ సురేశ్‌తో పాటు హోంగార్డులను సిఐ అభినందించారు.

# సమస్యసాధన కోసం ఐకెపి వివోఏల పోస్టుకార్డుల ఉద్యమం

మంథని - ప్రభాతవార్త

తమ సమస్యల సాధనకోసం ఐకెపి వివోఏలు సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం పోస్టుకార్డుల ఉద్యమాన్ని చేపట్టారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వివోఏలు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎ ర్రబెల్లి దయాకర్‌రావులకు పోస్టుకార్డులు వేసి తన నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ వివోఏల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని గత 26రోజులుగా సమ్మె చేస్తున ్న ప్రభుత్వం పట్టించుకోకుండా మొండిగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వం వివోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా పరిగణించి వారికి రూ.26వేలు వేతనం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఆర్ల సందీప్, ఏల్పుల సురేశ్, గొర్రెంకల సురేష్, మంథనపి లింగయ్య,వివోఏలు చందు, రవి, రాజశ్రీ, మమత, స్వప్న, తిరుమల తదితరులు పాల్గొన్నారు.






# మృతుని కుటుంబానికి రూ.3వేల ఆర్థిక సహాయం అందించిన బొద్దుల

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాంతినగర్‌కు చెందిన కోట శ్రీనివాస్ ఇటీవల గుండెపోటుతో మరణించగా, నిరుపేద కుటుంబమైన శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు కెసిఆర్ సేవా దళం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి జడ్పిటిసి బొద్దుల దృష్టికి పలువురు తీసుకెళ్లగా, స్పందించిన బొద్దుల సహాయం అందించాలని సూచించారు. శుక్రవారం కెసిఆర్ సేవా దళం జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్ ఆధ్వర్యంలో మృతుని ఇంటికి వెళ్లి 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు లక్ష్మణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుడు కోట సురేందర్, కోట ఓదెమ్మ, శంకరమ్మ తదితరులున్నారు.

# కాంట్రాక్టు కార్మికుల మెనేజ్‌మెంట్ సిస్టంపై శిక్షణ

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కాంట్రాక్టు కార్మికుల మెనేజ్‌మెంట్ సిస్టంపై శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆర్జీ 1 ఏరియాలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సంబంధించిన ఇన్ మాస్టర్లను శాప్‌లో నమోదు, వారి వ్యక్తిగత వివరాలను శాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు, వారి ఆరోగ్య వివరాలు, మెడికల్ హిస్టరీ తదితర వివరాలను ఏ విధంగా శాప్ ద్వారా ఆన్‌లైన్‌లో ఎంటర్ చేయాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. దీని ద్వారా ఏరియాలో పని చేస్తున్న ప్రతి ఒక్క కాంట్రాక్టు కార్మికుని పూర్తి వివరాలు అత్యంత సులభంగా తెలుసుకోవచ్చని, ఎక్కడి నుంచైనా పొందవ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం రాంమోహన్, డిజిఎం ఐటి హరి ప్రసాద్, ఫారెస్ అధికారి అభిలాష్, సీనియర్ పీవో బంగారు సారంగపాణి, ఈఈ దుర్గాప్రసాద్, సంక్షేమాధికారులు హనుమంత రావు, గణేష్, ఫిరోజ్ ఖాన్, రవీందర్ తదితరులున్నారు.

# డిజిటలైజేషన్‌పై సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కాంట్రాక్టు కార్మికుల డిజిటలైజేషన్‌పై శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. డిపార్ట్‌మెంట్‌ల వారిగా కాంట్రాక్టు కార్మికుల వివరాలు, వారి సంక్షేమ వివరాలు, పిఎంఈ, మెడికల్ తదితర వివరాలను కంప్యూటర్‌లో పొందుపరిచే విధానాన్ని డివైజిఎం ఐటి ఎస్‌డిజి కార్పొరేటర్ పి.హరి శంకర్ రావు పర్సనల్ అధికారులకు, సంక్షేమాధికారులకు, డిపార్ట్‌మెంట్‌ల అధికారులకు వివరించారు. ఒక్కసారి కాంట్రాక్టు కార్మికుని వివరాలు డిజిటలైజేషన్ చేసినట్లయితే అన్ని వివరాలను ఎప్పుడైనా తెలుసుకునే వీలు కలుగుతుందని వారు తెలిపారు. సమావేశంలో పర్సనల్ మెనేజర్ ఎస్.అనిల్ కుమార్, జెఇ సివిల్ రాధాక్రిష్ణ, సంక్షేమాధికారులు ఓంకారి బాబు, సురేందర్ తదితరులున్నారు.

# పదేల బియ్యం పక్కదారి

- యధేచ్ఛగా అక్రమ దందా
- రేషన్‌షాపు నుండి నేరుగా మిల్లులకు
- నెల వారి మామూళ్లు .. మత్తులో అధికారులు
- తూతూ మంత్రంగా తనిఖీలు
- పక్క రాష్ట్రాలకు తరలింపు

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

పేదల ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. సబ్సిడి బియ్యం రవాణాపై ప్రభుత్వం కఠిన ఆంక్షలు విధించినప్పటికీ,అధికారులు నెలవారి మామూల్లు తీసుకొని,మత్తులో మునిగి తూతూ మంత్రంగా తనిఖీలు చేయడం అక్రమార్కులను కాసులు కురిపిస్తోంది. గ్రామాలు,పట్టణాలనే తేడా లేకుండా పేదల నుంచి పీడీఎస్ బియ్యాన్ని సేకరిస్తున్న దళిరులు రైస్ మిల్లులకు,పౌల్ట్రీ వ్యాపారులకు విక్రయిస్తున్నారు. మహారాష్ట్ర,కర్ణాటక,చత్తీస్ ఘడ్ రాష్ట్రాలలోని పలు జిల్లాలకు యథేచ్ఛగా రేషన్‌బియ్యం అక్రమంగా రవాణా చేయడం నిత్య కృత్యంగా మారింది. అధికారులు, నామమాత్రంగా ఒకటి,రెండు చోట్ల లారీలను, ఇతర వాహనాలను సీజ్ చేస్తూ నామమాత్రపు కేసులతో మమ అనిపిస్తున్నారు.

**కరోనాతో పెరిగిన బియ్యం కోటా..**

సాధారణ పరిస్థితుల్లో ప్రజల ఆహార భద్రత కోసం,కొవిడ్ విపత్కర పరిస్థితుల కారణంగా ఉపాధి కోల్పోయిన పేదల కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత బియ్యాన్ని పంపిణీ చేస్తున్నాయి. కొవిడ్ కాలం నుంచి కోటాను పెంచి రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నాయి. అదే సమయంలో తెల్లకార్డు ఉన్న లబ్ధిదారు లందరూ రేషన్ బియ్యాన్ని తమ రోజువారీ ఆహారంగా వినియోగంచడం లేదన్న విషయం తెలిసిందే. దీంతో ప్రజల వద్ద రేషన్ బియ్యం పేరుకు పోతున్నాయి. దీంతో లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళుతున్న దళారుల ఇంటింటికీ తిరిగి రేషన్ బియ్యాన్ని సేకరిస్తున్నారు. రూ.8 నుంచి రూ.10 మధ్యన కిలోచొప్పున కొనుగోలు చేసి అదే బియ్యాన్ని రైసు మిల్లర్లకు కిలో రూ.12 నుంచి రూ.15 చొప్పున విక్రయిస్తున్నారు.

**అధికారుల అండదండలు..**

అక్రమ రేషన్ బియ్యం దందాకు అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) అనుమతి పొందిన చాలా వరకు రైస్ మిల్లులు తమ మిల్లుల లేబుల్‌పై ఉన్న గన్నీ బస్తాలు తెచ్చుకుని రీసైక్లింగ్ చేసిన రేషణ్ బియ్యాన్ని తిరిగి ఎఫ్ సీఐకి లేవీ బియ్యం కోటా కింద అంటగడుతున్నారన్న ఆరోపణలు వినిసిస్తున్నాయి. ప్రభుత్వం సీఎంఆర్ కోసం ఇచ్చిన ధాన్యాన్ని బయట మార్కెట్లో అధిక ధరలకు విక్రయించుకుని తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి తమ మిల్లుపేరుతో ఉన్న లేబుల్ బస్తాల్లో నింపి ఎఫ్ సీఐకి ఇస్తున్నట్లు ఆరోపణలున్నాయి. కొన్నిచోట్ల మిల్లుల యజమానులు నేరుగా రేషన్ దుకాణాల నుంచే బియ్యాన్ని మిల్లులకు తరలిస్తూ రీసైక్లింగ్ చేసి కోట్లలో సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

**చౌకగా కొని..అధిక రేటుకు విక్రయాలు**

సేకరించిన రేషన్ బియ్యాన్ని నూకలు,పిండిగా మార్చి రాష్ట్రంలోని పౌల్ట్రీఫాంలకు తరలిస్తున్నట్లు సమాచారం.పౌల్ట్రీ సంస్థలకు రేషన్ బియ్యాన్ని రూ.16 నుంచి రూ.26 కు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే పక్క రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తూ కోట్ల రూపాయలను అర్జిస్తున్నారు. దీంతో మూడు పువ్వులు ఆరు కాయలుగా అక్రమ బియ్యం దందా నడుస్తుంది. రేషన్ బియ్యం అక్రమ రవాణా,రీసైక్లింగ్ దందాపై ఉక్కుపాదం మోపుతున్నామని పైకి చెబుతున్న పౌరసరఫరాల శాఖ అధికారులు లోపాయి కారిగా అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. సివిల్ సర్లయ్ అధికారులు,టాస్క్ ఫోర్స్ బృందాలు ఎన్నిసార్లు దాడులు చేసి రేషన్ బియ్యం రీసైక్లింగ్ పట్టుకుంటున్నా దందా మాత్రం ఆగడం లేదు. లేవీ ముసుగులో సాగుతున్న అక్రమ దందాపై అధికారులు దృష్టి పెట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. రేషన్ షాపుల వారితో దళారులు నేరుగా బియ్యం సేకరిస్తూ అక్రమ దందా నడిపిస్తూ కోట్లకు పడగలెత్తుతున్నారు.

**పట్టుబడినా ఆగని దందా**

కాల్వశ్రీరాంపూర్ మండలంలో 24 గ్రామ పంచాయతీల పరిధిలో 24 రేషన్ దుకాణాలు ఉన్నాయి. మండలంలో పోలీసు అధికారులు ఎన్నోమార్లు రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాలను పట్టుకున్నప్పటికీ అక్రమ బియ్యం దందా ఆగడం లేదు. మండలానికి చెందిన ఓ వ్యాపారి,గ్రామాల్లో ఇంటింటికి తిరిగి బియ్యం సేకరిస్తున్న దళారుల వద్ద అదే విధంగా స్థానిక రేషన్ డీలర్ల వద్ద 11 నుండి 13 రూపాయల చొప్పున రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం,కొందరు రేషన్ డీలర్లు నేరుగా లబ్ధిదారులకు 7 నుండి 8 రూపాయల చొప్పున డబ్బులు ఇచ్చి 11 రూపాయలకు అమ్ముకుంటూ కొత్త దందాకు తెరలేపుతున్నట్లు సమాచారం. ఇలా మండలంలో అక్రమ బియ్యం వ్యాపారం జోరుగా సాగుతోంది. టన్నుల కొద్ది బియ్యాన్ని రవాణా చేస్తూ అత్యంత సులువుగా లక్షలు వస్తుండడంతో చెలరేగిపోతున్నారు. ఇదంతా అధికారులకు నెలవారిగా మామూళ్ల అండదండలతోనే అటువైపు కన్నెత్తి చూడడం లేదన్న ఆరోపణలున్నాయి. ఇప్పటి వరకు పట్టుబడిన అక్రమ రేషన్‌బియ్యాన్ని పోలీసులే పట్టుకోవడాన్ని చూస్తుంటే ఎన్ ఫోర్స్ మెంట్ అధికారుల పనితీరు ఎలా ఉందో తెలుస్తోంది. గతంలో అక్రమ వ్యాపారం చేస్తూ పట్టుబడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వారికి మరింత అదనుగా మారంది.

## మిల్లర్లకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి



**ఎలిగేడు,ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి తరుగు లేకుండా వడ్లు కొనుగోలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప క్షేత్రస్థాయిలో అధికారులు మిల్లర్లతో కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ రావు అన్నారు. శుక్రవారం జూలపల్లి వరి కొనుగోలు కేంద్రాన్ని సర్పంచి కుంటూరు రాజన్నతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐకెపి సెంటర్లతో తాలుతరువు పేరుతో బస్తకు నాలుగు నుండి ఐదు కిలోలు కట్ చేస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారని విమర్శించారు. పర్యవేక్షించవలసిన సివిల్ సప్లై రెవెన్యూ అధికారులు మిల్లర్లతో కుమ్మక్కై లంచాలకు మరిగి తూతూ మంత్రంగా తనిఖీలు పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. వీర వెంట బిజెపి జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్,అసెంబ్లీ కన్వీనర్ సంతోష్,జూలపల్లి ఉపసర్పంచ్ కొప్పుల మహేష్;నాయకులు రాజన్నపటేల్,భీమారం గుమ్మడి శంకరయ్య,పొన్నం వెంకటేష్, మహిపాల్‌రెడ్డి, చిలుక తిరుపతి,మనోజ్,ప్రసాద్‌లు ఉన్నారు.

## ఫామ్ అయిల్ పంటపై అవగాహన

**గంగాధర ప్రభాతవార్త:**



గంగాధర మండలం ఉప్పం మల్యాల, గట్టుబుత్కూర్, చెర్లపల్లి, గోపాల్‌రావుపల్లి, నర్సింహులపల్లి గ్రామాలలో ఫామ్‌అయిల్ పంట గురించి వ్యవసాయ అధికారి రాజు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు ఫామ్ అయిల్ పంట గురించి రైతులకు సమగ్రముగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఒ., ఎఇఒ, ప్రతినిధులు, రైతులు పాల్గోన్నారు.

## కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ



**రామడుగు ప్రభాతవార్త:**

ఆపద సమయంలో కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని చొప్పదండి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం అన్నారు. శుక్రవారం మండలంలోని రాంచంద్రపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఎగుర్ల మల్లేశం కొద్ది రోజులు క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మరణించగా వారి కుటుంబ సభ్యులకు రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును కాంగ్రెస్ నాయకులతో కలిసి మెడిపల్లి సత్యం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అంటే నాయకుల పార్టీ కాదని కార్యకర్తల కుటుంబాలు అనుకొని పరిస్థితుల్లో ఇబ్బందులు పడితే వారికి అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొల రమేష్, పులి ఆంజనేయులు, రాములు గౌడ్, పంజాల శ్రీనివాస్, రాజేష్ కన్నా, అంజయ్య, శంకర్, శేఖర్, కనుకయ్య, మహేందర్, పాల్గోన్నారు.

## నిరుపేద సంస్కృతిక కళాకారుని కుటుంబాన్ని పరామర్శించిన తోట ఆగయ్య, మంత్రి పీఏ మహేందర్‌రెడ్డి

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

నిరుపేద సాంస్కృతిక సారధి కళాకారుడు గుగ్గిళ్ళ పర్శరాములు తండ్రి గుగ్గిళ్ల రాజయ్య అనారోగ్యంతో గత కొన్ని రోజుల క్రితం మృతిచెందగా పర్శరాములు కుటుంబ సభ్యులను జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య, మంత్రి కేటిఆర్ వ్యక్తిగత పీఏ మహేందర్‌రెడ్డి, ఎల్లారెడ్డిపేట జడ్పీటీసీ చీటి లక్ష్మణరావు, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరిలు పరామర్శించారు. ఈ మేరకు ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడం బాధాకరమని అన్నారు. వీరి వెంట అమర్‌రావు, రాజేశ్వరరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జేఎస్ఆర్ తరపున పుస్తెమట్టెల వితరణ



**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

చిప్పలపల్లి గ్రామానికి చెందిన నకిర్తి రాజవ్వ-రాజయ్య దంపతుల కూతురు అఖిల వివాహం ఉన్నందున ఇట్టి విషయాన్ని ఏయంసి వైస్ చైర్మన్ కొమ్మటి రాజమల్లు ఎంపీపీ జనగామ శరత్‌రావు(జేఎస్ఆర్) దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే స్పందించి ఆ యువతి వివాహానికి పుస్తె మట్టెలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పురం మాధవరెడ్డి, జంగబాల్‌రెడ్డి, పారుపల్లి నాంపల్లి, మేకల లింగం, మేకల రమేష్, మేకల భిక్షపతి, చందన అంజయ్య, పోతారం సతీష్, తదితరులు పాల్గొనగా, ఆ కుటుంబ సభ్యులు ఎంపీపీ జనగామ శరత్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు.

## నర్సల దినోత్సవ వేడుకలు



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం నర్సుల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మహేందర్, శ్రీనివాస్,హెచ్ఈవో శ్రీనివాస్ వినీత్, హెడ్ నర్స్ విజయ,హెల్త్ సూపర్వైజర్ సరోజన,స్టాప్ నర్సులు శ్వేత,విజయ,భారతి,సుజాత,ల్యాబ్ టెక్నీషియన్ శ్రీదేవి,తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వీవోఏల సమ్మె



**చందుర్తి, ప్రభాతవార్త :**

వేతనాలు పెంచాలని కోరుతూ వీవోఏలు శనివారం నుండి సమ్మె కొనసాగిస్తుండగా వీరి ఆందోళన శుక్రవారంతో ఏడవరోజుకు చేరుకుంది. 3900 వేతనంతో పూట గడవడం కష్టంగా మారిందని వేతనాలను 26 వేలకు పెంచాలని వివోఏల సంఘం అధ్యక్షురాలు స్వరూప, కార్యదర్శి వినోద ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యురాలు మమత, పద్మ, రజిత, అజిత, గంగ, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

**- తహశీల్దార్‌కు సిపిఐ నేతల వినతి**



**ముత్తారం, ప్రభాతవార్త.**
ముత్తారం మండలంలోని వివిధ గ్రామాల్లో అకాల వర్షాల వలన చేతికందొచ్చిన పంట నీట మునిగిపోవడం జరిగిందని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వ పరంగా వారికి నష్టపరిహారం చెల్లించేలా కృషి చేయాలని కోరుతూ ముత్తారం తహశీల్దార్ కె.వరంధన్‌కు సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి గౌతం గోవర్ధన్ శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. రైతులు పంట కోసిన ధాన్యంను ఐకెపి సెంటర్లకు పంపిన రైతుల నుంచి ప్రభుత్వం తొందరగా కొనుగోలు చేయకుండా ఆలస్యం చేయడంతో అకాల వర్షాల వల్ల కల్లాల్లోని పంట తడిసి పోగా ఇక మిగిలిన ధాన్యం మొలకలు రావడం మూలంగా రైతులు తీవ్రంగా ఆవేదనకు గురయ్యారని అన్నారు. మరికొంత మంది రైతులు పంట కోతకు సమయానికి రాక పొలాల్లో వానల వలన నేలకొరిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. వెంటనే ప్రభుత్వం అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిహెచ్.బాల్‌రెడ్డి, మొగిలి లింగయ్య, రామిల్ల రాజయ్య, ఎనగందుల శంకర్, ఈర్ల రాజేశం, అనవేన శ్రీనివాస్, శనిగరపు చంద్రశే ఖర్ తదితరులున్నారు.

# ఆత్మహత్య యత్నం బాధాకరం



**గోదావరిఖని, ప్రభాతవార్త.**
ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుడు చెరుకుతోట శ్రీనివాస్ ఆత్మహత్య యత్నం బాధాకరమని సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగం కోసం లక్షల రూపాయలు అప్పులు తెచ్చి దళారులకు పెట్టి ఉద్యోగం రాక, అప్పులోల్లకు వడ్డీలు కట్టలేక ఆత్మహత్య యత్నానికి పాల్పడిన చెరుకుతోట శ్రీనివాస్ పరిస్థితికి ముఖ్య ప్రజాప్రతినిధులు బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అఖిల పక్ష కమిటీ ద్వారా పూర్తి న్యాయం చేస్తామని ప్రగల్భాలు పలికిన నాయకులు శ్రీనివాస్ ఘటనకు ఏమి సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. అఖిల పక్షంతో ఎలాటి న్యాయం బాధితులకు జరగదని సిపిఐ గమనించి తప్పుకుందని తెలిపారు. మావోయిస్టుల హెచ్చరికలు, పోలీసు వారి కేసులు కూడా దళారులకు చీమకుట్టినట్టైన లేకపోవడం విచారాన్ని కలిగిస్తుందని అన్నారు. ఇప్పటికైనా దళారుల ఆస్తులను జప్తు చేసి బాధితులకు డబ్బులు చెల్లించాలని, చెరుకుతోట శ్రీనివాస్‌కు ప్రభుత్వం మెరుగైన వైద ్యం అందించాలని డిమాండ్ చేశారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ముత్తారం, ప్రభాతవార్త.**
నేడు శనివారం ముత్తారం మండలంలోని ముత్తారం, లక్కారం, అడవీ శ్రీరాంపూర్, ఖమ్మంపల్లి విద్యుత్ సబ్ స్టేషన్‌ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టిఎస్ఎన్‌పిడిసిఎల్ ఎఎఇ హనుమదాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మత్తుల దృష్ట్యా ఈ విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# బసంతనగర్ ఎస్ఐగా ఎస్.వెంకటేష్



**పాలకుర్తి, ప్రభాతవార్త.**
బసంతనగర్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎస్.వెంకటేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన తాడవేని శ్రీనివాస్ కాల్వ శ్రీరాంపూర్‌కు బదిలీ కావడంతో గోదావరిఖని నుంచి వచ్చిన ఎస్. వెంకటేష్ బసంతనగర్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనను అభినందనలు తెలియ జేశారు. ఎస్ఐ వెంకటేష్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తానని, ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో వ్యవహరిస్తామని అన్నారు. నేరుగా వచ్చి సంప్రదించవచ్చని ఎస్.వెంకటేష్ పేర్కొన్నారు.

# మార్కెట్‌లో మహిళారైతుకు ప్రమాదం

**కాలుపై నుండి వెళ్లిన ట్రాక్టర్**



**కేసముద్రం, మే 12, ప్రభాతవార్త**
వ్యవసాయ మార్కెట్‌లో ఉంచిన తమ మక్కజొన్న రాసి వద్ద నిద్రిస్తున్న మహిళా రైతు కాలుపై నుండి ట్రాక్టర్ వెళ్లి గాయపడిన సంఘటన కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో శు క్రవారం జరిగింది. వెంటనే చికిత్సకై మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మహిళా రైతు భర్త ఫిర్యాదు మేరకు కేసముద్రం ఎస్ఐ తిరుపతి కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. నెక్కొండ మండలం గొట్లకొండ గ్రామానికి చెందిన లాకావత్ సోమ్లా తన మక్కజొన్న పంటను విక్రయించేందుకు గురువారం సాయంత్రం కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌కు తరలించారు. సోమ్లాతో పాటు అతని భార్య శాంతి కూడా మార్కెట్‌కు చేరుకుంది. కాగా శుక్రవారం తెల్లవారుజామున సోమ్లా తమ గ్రామానికి వెళ్లగా మక్కల వద్ద అతని భార్య శాంతి కాపాలాగా పడుకుంది. ఆ సమయంలో మరో రైతు తమ వ్యవసాయ ఉత్పత్తులను ట్రాక్టర్‌లో మార్కెట్‌కు విక్రయానికి తెచ్చి యార్డులో పోయడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో ట్రాక్టర్ టైరు అక్కడే పక్కన మక్కల కుప్ప వద్ద నిద్రిస్తున్న శాంతి కాలుపై నుండి వెళ్లడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. వెంటనే ఆమెను మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## బోర్‌కు మరమ్మత్తులు చేయించిన ఎంపిటిసి



**ముత్తారం, ప్రభాతవార్త.**
ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద ఉన్న బోర్ గత కొన్ని రోజులు క్రితం చెడిపోయింది. దీంతో హనుమాన్ భక్తులు పడుతున్న ఇబ్బందులను ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ దృష్టికి తీసుకుపోగా, స్పందించిన ఎంపిటిసి సొంత ఖర్చులతో బోర్‌కు మరమ్మత్తులు చేయించిన పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలు, హనుమాన్ భక్తులు ఎంపిటిసి దొడ్డ గీతరాణి బాలాజీకి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆత్మచైర్మన్‌ను దళిత నాయకుల పరామర్శ



**తాడ్వాయి, ప్రభాతవార్త :**
రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆత్మచైర్మన్‌ను దళిత నాయకులు పరామర్శించారు. తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన దుర్గం రమణయ్య రెండు నెలల క్రితం మండల కేంద్రంలో మోటార్ బైక్‌పై వెళ్తుండగా కోతులు అడ్డు రావడంతో మోటార్ బైక్ అదుపు తప్పి కిందపడ్డాడు. ఈ క్రమంలో కుడికాలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. వరంగల్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. అయినప్పటికి ఏర్పడిన గాయం తగ్గలేదు. మెరుగైన వైద్యం అందించినప్పటికి గాయం తగ్గకపోవడంతో తాడ్వాయి తరలించారు. రెండు నెలల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ విషయం తెలిసిన దళిత నాయకులు, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అద్యక్షుడు బండారు చంద్రయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గజ్జల నర్స య్య, ఊరట్టం బీఆర్ఎస్ పార్టీ గ్రామకమిటీ అధ్యక్షులు గజ్జల మహేష్, ఊరట్టం గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గజ్జల రాంబాబు, దుర్గం రమణయ్యను పరామర్శించి ధైర్యం చెప్పారు. విశ్రాంతి తీసుకున్నట్లయితే ఆరోగ్యం మెరుగుపడి తొందరగా కోలుకుంటామని ధైర్యం చెప్పడం జరిగింది. అంతేకాకుండా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు దుర్గం రమణయ్యను మెరుగైన వైద్యం అందించి ఆదుకోవాలని కోరారు.

## రఘునాథపల్లి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ రఘుపతి

**రఘునాథపల్లి, మే12 ప్రభాతవార్త :**
రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఎస్ఐ రఘుపతి బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన ఎస్ఐ ఎన్.వీరేందర్ వరంగల్ వీఆర్‌కు బదిలీ కాగా, ఆయన స్థానంలో జనగామ పోలీసస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ రఘుపతిని రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్‌కు బదిలీచేస్తూ వరంగల్ సీపీ ఏవీ.రంగనాథ్ ఉత్తర్వులు జారీచేయగా శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విధినిర్వహణలో భాగంగా పోలీసులకు శాంతిభద్రతల పరిరక్షణలో మండల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా వారిని ఉపేక్షించేది లేదని ఆయన ఈసందర్భంగా హెచ్చరించారు.

# ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలి

- ఎస్సై అనిల్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలి - వెంటనే విధుల్లోకి తీసుకోవాలి
- రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలకు శ్రీకారం
- ఉమ్మడి జిల్లా గొల్లకురుమ సంఘ నేతల డిమాండ్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల రూరల్ ఎస్సై అనిల్ యాదవ్ సస్పెన్షన్ వెంటనే ఎత్తివేసి విధుల్లోకి తీసుకోవాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా గొల్ల కురుమ సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం జగిత్యాల ప్రెస్‌క్లబ్ ఆవరణలో గొల్ల కురుమల సమావేశం అనంతరం ప్రకటన విడుదల చేశారు.బస్సులో ఇద్దరు మహిళల మధ్య జరిగిన వివాదంలో ఎస్సై అనిల్ తప్పేమిలేకున్నా ఓ వర్గానికి చెందిన అసత్యపు ఆరోపణలతో విచారణ జరపకుండా సస్పెన్షన్ చేయడం బిసి వర్గాలకు,యాదవ కులానికి తీరని అన్యాయమన్నారు.ఈ సంఘటనను యాదవ కులాలు సంఘటితంగా ఖండిస్తున్నామన్నారు.అనిల్‌కు గొల్ల కురుమలందరు అండగా ఉంటామని,తిరిగి విధుల్లోకి తీసుకునే వరకు మా పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఎస్సై అనిల్‌కు జరిగిన అన్యాయం కేవలం అతనొక్కడికి జరిగిన అన్యాయం కాదని యావత్ హిందూ సమాజంపై జరిగిన కుట్ర పూరిత చర్యగా వారు పేర్కొన్నారు.ఈ సంఘటనపై హిందూ సమాజం,కులాలు రాజకీయాలకు అతీతంగా సంఘటితమై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.ప్రభుత్వం ఒక వర్గం నాయకుల ఒత్తిడితో తీసుకున్న అనాలోచిత నిర్ణయం ప్రభుత్వ ఉద్యోగుల్లో అభద్రతభావానికి దారితీస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అక్రమ సస్పెన్షన్‌ను 24 గంటల్లోగా ఎత్తివేసి విధుల్లోకి తీసుకోకుంటే గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రత్యక్ష ఉద్యమ కార్యాచరణ చేపడతామని యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధికార ప్రతినిధి కొక్కు దేవేందర్ యాదవ్,జిల్లా అధ్యక్షులు వలుమారు మల్లేష్ యాదవ్,జిల్లా బల్కం మల్లేష్‌యాదవ్‌లు హెచ్చరించారు.వీరివెంట జాతీయ ప్రతినిధులు జడల శ్రీనివాస్ యాదవ్,వాసం మల్లేష్‌యాదవ్,కొమ్మన తిరుపతియాదవ్,గుంటి గంగారాం కురుమ,రాష్ట్ర కార్యదర్శులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్,మనోజ్‌కుమార్ యాదవ్,ఉద్యోగ సంఘాల నాయకులు వేల్పుల స్వామి యాదవ్,జాగృతి జిల్లా అధ్యక్షులు గనవేని మల్లేష్‌యాదవ్,జాగృతి జిల్లా అధ్యక్షులు గనవేని మల్లేష్ యాదవ్,బైరి మహేష్,బండ మల్లేష్‌యాదవ్,కొక్కెర మల్లేష్ యాదవ్,చిర్రం ప్రకాష్,దండవేని గంగమల్లు యాదవ్,అసారి మల్లేష్‌యాదవ్‌తోపాటు వందమంది గొల్ల కురుమ కులస్తులు పాల్గొన్నారు.

# బైక్ కొనివ్వలేదని ఆగిన పెళ్ళి

- బైక్ కొనిచ్చి పెళ్ళి జరిపించిన ఎమ్మెల్యే డా. రసమయి
- ఆడబిడ్డ కన్నీళ్ళు తుడిచిన పేదోళ్ళ పెద్దన్న రసమయి



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** బైక్ కొనివ్వ లేదని ఓ పెళ్ళి కొడుకు ఏకంగా పీటల మీద పెళ్ళినే ఆపేసి పెళ్ళి కూతురుకు కన్నీళ్ళు పెట్టించిన సంఘటన శుక్రవారం శంకరపట్నం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఈ బాధాకరమైన సంఘటనను కళ్ళారా చూసి చలించిపోయిన మంచి మనస్సున్న మారాజు, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ ఆగిపోయిన పెళ్ళి జరిపించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. శంకరపట్నం మండలం అంబాల్‌పూర్ మాజీ సర్పంచ్ గాజుల లక్ష్మి మల్లయ్య కూతురు అనూష వివాహం సైదాపూర్ మండలం వెన్నంపల్లి యువకుడితో ఇటీవల కుదిరింది. కట్నం కింద రూ. 5 లక్షలతో పాటు బైక్ ఒప్పుకున్నారు. అమ్మాయి తల్లిదండ్రులది నిరుపేద దళిత కుటుంబం అయినప్పటికి అప్పోసొప్పో చేసి పెళ్ళికి ముందే రూ. 5 లక్షలు ముట్టజెప్పారు. శుక్రవారం కేశవపట్నంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో వివాహం జరగాల్సి ఉండగా ఆశీర్వదించడానికి ఎమ్మెల్యే రసమయి ఫంక్షన్ హాల్‌లో అడుగు పెట్టారు. పెళ్ళి బాజా మోగాల్సిన వచ్చిన పందిట్లో వధువు వరుడి ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం దర్శనమిచ్చింది. దీంతో నాకు బైక్ కొనిస్తేనే అమ్మాయి మెడలో తాళి కడుతాను లేకపోతే వెళ్ళిపోతాను అంటూ పెళ్ళి కొడుకు భీష్మించడంతో పెళ్ళి కూతురు కుటుంబ సభ్యులంతా కన్నీటి పర్యాంతమయ్యారు. ఈ బాధకరమైన సంఘటనను కళ్లారా చూసిన ఎమ్మెల్యే రసమయి పెళ్ళి కొడుకుతో మాట్లాడి నచ్చజెప్పి బైక్ నేను కొనిస్తాను అంటూ లక్ష రూపాయల నగదును పెళ్ళి కొడుకు తండ్రి చేతిలో పెట్టాడు. దీంతో పెళ్ళికి అంగీకరించిన వినయ్ అనూష మెడలో తాళి కట్టడంతో కథ సుఖాంతం అయ్యింది. రసమయి స్వయంగా దగ్గరుండి పెళ్ళి పనులు అన్ని చూసుకుంటూ తోబుట్టువు లాంటి చెల్లెలి పెళ్ళికి కట్నంగా బైక్ కొనిచ్చి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. మంచి తనానికి మారు పేరుగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్న మీరు పదికాలాల పాటు చల్లగా బతకాలి సారూ అంటూ అమ్మాయి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రసమయి కృతజ్ఞతలు తెలిపారు.

# కేసీఆర్ ప్రభుత్వంలో మహిళలకు, రైతులకు పెద్దపీట

- 92 మంది ఆడబిడ్డలకు 92 లక్షల కళ్యాణలక్ష్మీ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే రమేష్‌బాబు



**వేములవాడ, ప్రభాతవార్త :** కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులు, మహిళల అభివృద్ధికి పెద్దపీట వేశారని వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. వేములవాడ రూరల్, అర్బన్ టౌన్‌కి చెందిన 92 మంది ఆడబిడ్డలకు 92 లక్షలు సీఎం కేసీఆర్ మేనమామ కట్నంగా కళ్యాణలక్ష్మీ చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే రమేష్‌బాబు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో 8,812 మంది పేదింటి ఆడపడుచులకు రూ.88 కోట్లు అందజేశామని, 58 వేల రైతులకు రైతుబంధు కింద సుమారు 852 కోట్లు అందజేశామన్నారు. దళితబంధు మొదటి దఫాలో 100 యూనిట్లు వచ్చాయని, వాటిని నిరుపేదలకు నైపుణ్యం కలిగి పట్టుదల ఉన్నవారికి పారదర్శకంగా అందజేశామన్నారు. మరోదఫాలో ముఖ్యమంత్రి నియోజకవర్గానికి 1100 యూనిట్లు మంజూరు చేశారని ఇప్పుడు గ్రామానికి 15 నుండి 20 మందికి దళితబంధు కింద ఉపాధి కల్పించే అవకాశం కలుగుతుందన్నారు. అర్బన్ మండలంలోని ముంపు గ్రామాల సమస్యలు 90- శాతం పూర్తయ్యాయని, మిగతా వాటిని త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. రూరల్ మండలంలో బోరు వేస్తే నీళ్లు పడని పరిస ఇథతి నుండి ఇప్పుడు వద్దు అరబోద్దామంటే జాగ లేని పరిస్థితికి వచ్చామన్నారు. మొన్న కురిసిన వడగండ్ల వాన కారణంగా రైతులు చాలా నష్టం జరిగిందని అయితే ముఖ్యమంత్రికి ఏకసారి ప్రకటించిన విధంగా ఎకరానికి 10 వేలు సాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బూర వజ్రమ్మ, జడ్పీటీసీలు ఏశ వాణి, మ్యాకల రవి, సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావు, కౌన్సిలర్లు చిలుమనేని శ్రీనివాస్‌రావు, ఇప్పపూల అజయ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, ఎంఆర్‌వోలు రాజిరెడ్డి, నక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సౌకర్యార్థం తిరుమలలో వసతి గృహాలు ఏర్పాటు చేయాలి

- సీఎం, సిఅండ్ఎండికి లేఖ రాసిన సిపిఐ నగర స.కా మద్దెల దినేష్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కార్మికుల సౌకర్యార్థం తిరుమలలో వసతి గృహాలు ఏర్పాటు చేయాలని సీఎం, సంస్థ సిఅండ్ఎండికి లేఖ రాసిన సిపిఐ నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్ తెలిపారు. తిరుమల శ్రీవారి దర్శనం కోసం సింగరేణి కార్మికులు, పదవీ విరమణ చేసి కార్మికులు, అధికారులు తమ కుటుంబాలతో నిత్యం తిరుమల శ్రీవారి ఆలయ దర్శనం కోసం వెళ్తారని, అక్కడ వసతి సౌకర్యం కోసం గదులు లభించక ఇబ్బందులు పడుతున్న కార్మికుల సౌకర్యార్థం సింగరేణి యాజమాన్యం తిరుమల కొండపై ఐదు వందల కోట్ల రూపాయలు కేటాయించి వసతి గృహాలు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా గోదావరిఖనిలో కారి మక కుటుంబాలు శుభకార్యాలు నిర్వహించడం కోసం సింగరేణిచే టిటిడి కల్యాణ మంటపం ఏర్పాటు చేయాలని ఈ లేఖ ద్వారా కోరినట్లు మద్దెల దినేష్ పేర్కొన్నారు.

# స్మశానంలో సౌలతులు కరువు

- నడవడానికి త్రోవ లేదు - నిధులు సాంక్షన్ అయిన పనులు పెండింగ్‌లోనే
- కౌన్సిలర్ నిర్లక్ష్యమే కారణమా



**సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త :** చంద్రంపేట 12వ వార్డు జ్యోతినగర్‌లో స్మశాన వాటికకు సంబంధించి పనులు నత్తనడకన సాగుతున్నాయి. 63 లక్షల రూపాయలతో రగుడు, చంద్రంపేట, బోనాలకు స్మశాన వాటికల అభివృద్ధి కోసం సాంక్షన్ అయ్యాయి. రగుడులో 90 శాతం పూర్తి కాగా, పెద్దూరులో పనులు జరుగుతున్నాయి. 12వ వార్డుకు సంబంధించిన స్మశాన వాటికలో కేవలం మట్టిపోసి వదిలిపెట్టారు. గతంలో నిర్మించిన గదులు ఉన్నప్పటికీ శిథిలావస్థకు చేరాయి. పశువుల కాపర్లు రూముల్లో పశువులను కట్టేస్తున్నారు. ఎవరైనా చనిపోయినప్పుడు స్మశాన వాటికకు కనీసం నడిచి వెళ్లేందుకు కూడా రోడ్డు సరిగా లేదు. మురికి కాలువను శుభ్రం చేయకపోవడంతో తుంగ, గడ్డి పెరిగి నీళ్లన్నీ రోడ్డుపైకి రావడంతో భారీ గుంతలు ఏర్పడి అటువైపు వెళ్లే పరిస్థితి లేదు. ముఖ్యంగా స్మశాన వాటికలో అంత్యక్రియల అనంతరం మహిళలు స్నానాలు చేయడానికి ఎలాంటి గదులు కానీ వాటర్ ట్యాంకులు కానీ లేవు. ఉన్న రూములకు దర్వాజాలు చెదలు పట్టిపోతున్నాయి. వార్డు ప్రజలు స్మశాన వాటికను బాగు చేయాలని కౌన్సిలర్ చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. విషయంపై మున్సిపల్ కమిషనర్ చొరవ తీసుకొని వెంటనే స్మశాన వాటికను అందుబాటులోకి తీసుకురావాలని చంద్రంపేట, జ్యోతినగర్ వాసులు కోరుతున్నారు.

# మానవత్వానికి నిలువుటద్దం నర్సులు

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** అనారోగ్యం భారీన పడి చికిత్స కోసం ఆసుపత్రిలో చేరిన ప్రతీ ఒక్కరికి మానవత్వంతో బాధ్యతగా, సపర్యాలు చేస్తూ మానవత్వానికి నిలువుటద్దం నర్సులని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ప్రపంచ నర్సింగ్ డేను పురస్కరించుకొని ఎస్సీ సెల్ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు యుగంధర్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా నర్సులను సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ మదర్ థెరిస్సా స్ఫూర్తి మానవత్వానికి ప్రతీకలు వైద్య విభాగం నర్సులను కొనియాడారు. ఈ సందర్భంగా వారికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామీణ క్రీడల అభివృద్ధే లక్ష్యంగా సిఎం కప్

- పెద్దపల్లి ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్ గౌడ్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** గ్రామీణ క్రీడల అభివృద్ధే లక్ష్యంగా సిఎం కప్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు పెద్దపల్లి ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. పెద్దపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సిఎం కప్ క్రీడా టోర్నమెంట్ ప్రారంభం కోసం సమీక్ష సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. సిఎం కప్ క్రీడా పోటీల వివరాలను ఈ సందర్భంగా తెలిపారు. మండల స్థాయిలో సిఎం కప్ టోర్నమెంట్‌లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 15 నుంచి 17 వరకు మూడు రోజుల పాటు పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం 6గంటల నుంచి 10గంటల వరకు పోటీలు జరుగుతాయని తెలిపారు. పాల్గొనదలచిన వారు ఈ నెల 14న సాయంత్రం లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, దీనికి గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులను గానీ, పాఠశాల పీఈటిలను గానీ, నేరుగాఎంపిడిఓ కార్యాలయంలో గానీ సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పిటిసి బండారి రామ్మూర్తి, ఎంపిడిఓ రాజు, ఎంపిఓ సుదర్శన్, డిప్యూటీ తహశీల్దార్ మలి లకార్జున్, వివిధ గ్రామాల పీఈటిలు సురేందర్, షఫీ, శ్రీనివాస్ తదితరులున్నారు.



# 24గం.ల్లో ఎస్సై అనిల్‌కుమార్‌పై చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలి

**-వెంటనే విధులకు తీసుకోవాలని యాదవుల డిమాండ్**

**-ఇబ్రహీపట్నం యాదవ్ మండలాధ్యక్షుడు రెబ్బటి రాజేంధర్ యాదవ్**

**-నేడు ఇబ్రహీంపట్నం సంపూర్ణ బంద్‌కు పిలుపు**

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

24గం.ల్లో ఎస్సై అనిల్‌కుమార్‌పై చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని, ఎస్సై అనిల్‌యాదవ్‌పై వేసిన సస్పెన్షన్‌ను ఎత్తివేసి వెంటనే విధులలోకి తీసుకోవాలని యాదవ సంఘం డిమాండ్ చేస్తున్నట్లు ఇబ్రహీపట్నం యాదవ్ మండలాధ్యక్షుడు రెబ్బటి రాజేంధర్ యాదవ్ తెలిపారు. శుక్రవారం జగిత్యాల జిల్లాలో ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఇబ్రహీపట్నం యాదవ్ మండలాధ్యక్షుడు రెబ్బటి రాజేంధర్ యాదవ్ మాట్లాడుతూ ఇటీవల ఇద్దరు మహిళల మధ్య జరిగిన చిన్న గొడవను పెద్దగా సృష్టించి తప్పు చేయని అనిల్‌కుమార్ యాదవ్‌కు ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా సస్పెన్స్ చేయడం ఒక వర్గానికి ప్రభుత్వం, అధికారులు కొమ్ము కాయడం చాలా బాధాకరమని తెలిపారు. ముక్తకంఠంతో యాదవులు, నాయకులు ఇట్టి విషయాన్ని ఖండిస్తూ 24గం.ల్లో అనిల్‌కుమార్‌పై చేసిన ఆరోపణలను ఎత్తివేయాలని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇట్టి సంఘటనను నిరసిస్తూ నేడు ఇబ్రహీంపట్నం మండలం సంపూర్ణ బంద్‌ను



పాటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధికార ప్రతినిధి కొక్కు దేవేంధర్, యాదవ్ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బల్కం మల్లేష్‌యాదవ్, అఖిల భారత యాదవ్ మహా సభ జిల్లా అధ్యక్షుడు పలుమూర్ మల్లేష్‌యాదవ్, పల్లే మీది మహేంధర్ యాదవ్, స్వామి యాదవ్, గొల్ల కురుమ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు గంగారాం, నాయకులు బొబ్బిలి వెంకటస్వామి, శ్రీనివాస్ యాదవ్, వీరవేని మల్లేష్‌యాదవ్, వాసం మల్లేష్‌యాదవ్, తిరుపతి యాదవ్, రాజు యాదవ్, కమ్మనేని తిరుపతి మదవ్ రాజు యాదవ్, చర్ల తిరుపతి యాదవ్ మనోజ్ యాదవ్, నాగుల మనోజ్ యాదవ్, వేల్పుల స్వామి, యాదవ యువకులు పాల్గొన్నారు.

## పెళ్లి చేసుకొని పరీక్ష రాసిన నూతన వధువు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని అయ్యప్పగుట్ట ప్రాంతానికి చెందిన ఈర్నాల నాగమణి-సాయిలు కూమార్తె లాస్య అనే యువతికి నాగులపల్లికి చెందిన రాంచ ంద్రయ్య -గౌరమ్మలకు చెందిన కుమారు డు రాజుతో ఈ నెల 12పెళ్లి ఫిక్స్ కాగా పెళ్లి రోజే యువతికి డిగ్రీ సెమిస్టర్ పరీక్ష ఉంది. దీంతో పెళ్లి పూర్తి చేసుకొని పెళ్లి బట్టలతో నూతన వధూవరులు పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ, పీజీ పరీక్ష కేంద్రానికి వచ్చి హాల్ టికెట్ నెంబర్ చెక్ చేసుకొని సెంటర్‌లో తనకు కేటాయించిన రూంలోకి వెళ్లి పరీక్ష రాసింది. చదువుపై ఉన్న మక్కువతో తాను పరీక్షలో ఎక్కడా ఫెయిల్ అవుతానోనని తన ఫెయిల్‌కు పెళ్లి అడ్డుకాకుడదని పెళ్లి చేసుకొని పెళ్లి బట్టలతో నేరుగా సెంటర్‌కు వచ్చి పరీక్ష రాయడంపై సెంటర్ నిర్వాహకులు, కుటుంబ సభ్యులు, బంధువులు అభినందించారు.

## ఎస్సై అనీల్‌పై సస్పెండ్ ఎత్తివేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త

జగిత్యాల రూరల్ ఎస్సై అనీల్‌పై సస్పెండ్‌ను ఎత్తివేసి, విధుల్లోకి తీసుకోవాలని నియోజక ఇంచార్జీ సుఖేందర్‌గౌడ్, జెవన్.సునీత, సురభి నవీన్‌కుమార్‌లు అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సై సస్పెండ్ విషయంలో న్యాయవిచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఒక వర్గంకు చెందిన ఒక మహిళ మాటలు విని నాంపెల్లి ఎమ్మెల్యే వచ్చిధర్నాలు చేసి ఎలాంటి విచారణ చేయకుండా ఒక ఎస్సైను సస్పెండ్ చేయడం సరికాదన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే బోధన్‌లో ఒక బాలుడికి ఆక్సిడెంట్ చేస్తే ఇప్పటివరకు ఎలాంటి ఎఫ్ఐఆర్ లేదని, కనీసం ఆ కారును కూడా ఆధీనంలోకి తీసుకొని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక వర్గం మాటలు విని ప్రభుత్వ అధికారి ఎస్సై అనీల్‌కుమార్‌ను సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జగిత్యాలలో జరిగే బంద్‌కు పూర్తి మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి, మాడవేని నరేష్, టివి.శేఖర్, సుధవేని మహేష్, మొలుమూరి రాజమురళి, పోతుగంటి శ్రీనివాస్, సాగిడె మహేష్, నరేష్, శ్రీనివాస్, ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలపై చర్యలు తీసుకోవాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

గురునానక్, శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాలలు నిబంధనలను తుంగలో తొక్కుతూ యూనివర్సిటీ పేరుతోనే అడ్మిషన్లు నిర్వహిస్తున్న ఈ సందర్భంగా ఆ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాడవేని సునీల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి పరిషత్ ధ్యానం చేస్తున్న సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీని ఏసీపీ శివమారుతి, సీఐ నారాయణరెడ్డిలు తీవ్రంగా కొట్టారని, ఈ దాడిని ఏబీవీపీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పోలీసులు అరాచక పాలనను ప్రోత్సహిస్తున్నారని, ఒక మహిళని చూడకుండా కొట్టడం ఎంత వరకు సమంజసమన్నారు. ఏసీపీ, సీఐలపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు పవన్, సంజీవ్, మణిదీప్, పవన్, నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంను పట్టణంలోని 9వ వార్డులోని ఉర్దూ మీడియం పాఠశాలలో శుక్రవారం మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఈనెల 22తో మెట్‌పల్లి పట్టణంలో కంటి వెలుగు కార్యక్రమం ముగుస్తుందని 18సం.లు పై బడిన వారందరూ కంటి పరీక్షలు చేయించుకుని తగిన మందులు, అద్దాలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మొరపు గంగాధర్, ముజీబ్, జగన్నాథం, శేఖర్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను, అనారోగ్యంతో బాధపడుతున్న వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు గురువారం రాత్రి ద్విచక్ర వాహనంపై వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఆయన వెంట ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులున్నారు.

## పట్టణంలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

విద్యుత్ మరమ్మత్తుల దృష్ట్యా, చెట్టుకొమ్మల నరికివేత దృష్ట్యా మెట్‌పల్లి టౌన్-2 సెక్షన్ పరిధిలోని క్లబ్, కళానగర్, దొబిఘాట్, సుల్తాన్‌పుర, రాంనగర్, ఆదర్శనగర్, సంఘం హాస్పిటల్, అయ్యప్ప దేవాలయం ఏరియా, బ్రూక్లిన్ స్కూల్ ఏరియా, డిడి నగర్, రబ్బానిపుర, కుంట్ల ఏరియా, వాటర్ ట్యాంక్ ఏరియా, డిసిఎంఎస్, కొత్త బస్టాండ్ ఏరియా, కెడిసిసి బ్యాంక్ ఏరియా, బాలకృష్ణ నగర్, దుబ్బవాడ, మార్కెట్ ఏరియా, రామాలయం, రేగుంట, వెంకట్రావుపేట, రత్నబాగు వంటి తదితర ఏరియాలలో నేడు మధ్యాహ్నం 03గం.ల నుండి సాయంత్రం 6గం.ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మెట్‌పల్లి టౌన్-2 సెక్షన్ విద్యుత్ ఆధికారి పి.రవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## గ్రూప్-I పరీక్షను, పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి.

**-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

జూన్ 11వ తేదీన జరుగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను ప్రశాంత వాతవరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ కొరకు జిల్లా కేంద్రంలోని వివిధ పాఠశాలల్లో, కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 30 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి వసతి కల్పించాలని, వేసవి దృష్ట్యా జిల్లా వైద్య-ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పరీక్ష కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్‌ను ఘన సన్మానం

మల్లాపూర్ - ప్రభాతవార్త :

రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్‌గా ఇటీవల నియమకమైన గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శుక్రవారం భారత జాగృతి యూత్ జిల్లా అధ్యక్షుడు, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి గణవేని మల్లేష్‌యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లేష్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో పాలు పంచుకుంటూ గెల్లు శ్రీనివాస్‌యాదవ్ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాగృతి యూత్ జిల్లా కో కన్వీనర్ తుమ్మ గంగాధర్, కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ పోతారపు రమేష్‌లు పాల్గొన్నారు.

## డిఎస్పిని సన్మానించిన ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన ఉత్తమ సేవా పతకాల్లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ సేవా పథకానికి ఎంపికై ఈనెల 10న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో పతకాన్ని అందుకున్న మెట్‌పల్లి డిఎస్పి వంగ రవీంధర్‌రెడ్డిని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు శుక్రవారం అభినందించి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ఉత్తమ సేవా పతకానికి డిఎస్పి ఎంపికై పతకాన్ని అందుకోవడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు మార్గం గంగాధర్, బిఆర్ఎస్ నాయకులు ఒజ్జల శ్రీనివాస్, ఆకుల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి ఆదర్శం తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలైన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌లు దేశానికి ఆదర్శమని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్లాపూర్ మండలానికి, ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన కళ్యాణలక్ష్మి లబ్దిదారులైన 47మందికి కలిపి రూ.15లక్షల 83వేల నిధుల చెక్కులను,22మందికి కలిపి రూ.22 లక్షల 2వేల 552నిధుల చెక్కులను ఎమ్మెల్యే శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటి ఆడపడుచు కట్నంగా పేదింటికి ఆసరగా సిఎం కెసిఆర్ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలను ప్రవేశపెట్టారని ఇట్టి పథకాలు ఆడపిల్లల పెళ్ళికి అండగా నిలిచాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, ఎంపిటిసిలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# 25 ఏళ్లుగా..హద్దులు తేల్చని అటవీ అధికారులు

- రగులుతున్న రెండు గ్రామాల అటవీ సరిహద్దుల వివాదం
- అధికారులు హెచ్చరించిన కానరాని ఫలితం - యధావిధిగా చెట్లు నరికివేత
- పంట పండించుకున్న భూమియే మళ్లీ చదును చేస్తున్న నిర్వాసితులు





**గంభీరావుపేట, ప్రభాతవార్త:** ప్రభుత్వాలు మారినా ఇక్కడ సమస్య మాత్రం తీరడం లేదు. గత 25 ఏళ్లుగా అటవీశాఖ అధికారులు హద్దులు తేల్చకపోవడంతో రెండు గ్రామాల అటవీ సపరిహద్దుల వివాదం మళ్లీ రగులుతుంది. అధికారులు హెచ్చరించినా ఫలితం కనిపించడం లేదు. గతంలో పంట పండించుకున్న భూములను మళ్లీ చదును చేసుకుంటున్నామని తేల్చి చెప్తున్నారు. గత మూడు రోజులుగా గంభీరావుపేట మండలం గజసింగవరం సరిహద్దులోని అటవీ ప్రాంతంలో చెట్లు నరకే కార్యక్రమం కొనసాగుతుండగా మరోవైపు అటవీ అధికారులు వారిని నియంత్రించే ప్రయత్నం చేస్తున్నారు. తమ పరిధిలోని అటవీ ప్రాంతంలో చెట్లు నరుకుతున్నారని గోరంటాల గ్రామస్తులు ఫిర్యాదు చేస్తుండడం వివాదం మళ్లీ మొదటికి వచ్చింది. పోడు భూములకు పట్టాలు కల్పిస్తామని ఇటీవల ప్రభుత్వం ప్రకటించడంతో గతంలో పోడు భూములలో పంటలు పండించుకున్న కొంతమందికి ఊపిరి పోసినట్లయింది. మండల పరిధిలోని గజసింగవరం శివారులోని అటవీ ప్రాంతంలో 20 ఏళ్ల కిందట వారి ఆధీనంలో ఉండి పదేళ్లపాటు పంటలు పండించుకున్న భూములనే మళ్లీ చదును చేసుకుంటున్నామని ఇందులో ఎవరి ప్రమేయం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇకపోతే ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయకుడు హయాంలో గజసింగవరం శివారులోని అటవీ ప్రాంతంలో 45 మందికి అప్పట్లో పట్టాలు కూడా ఇవ్వడం జరిగింది. కేటాయించిన భూముల్లో అప్పట్లో పదేళ్లపాటు పంటలు కూడా పండించుకున్నారు. ఆ తదుపరి మళ్లీ ఫిర్యాదులతో కొన్ని ఏళ్లపాటు అట్టి భూములకు దూరంగా ఉంటున్న నిర్వాసితులు పోడు భూములకు పట్టాలు కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో మళ్లీ భూములను చదును చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలుస్తుంది. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకుడు హయాంలో పోడు భూముల కింద 45 మందికి ఇచ్చిన పట్టాలను ఇటీవల తిరిగి లాక్కోవడం పలువురు నిర్వాసితులు రోడ్డెక్కి ఆందోళన సైతం నిర్వహించారు. రెండు గ్రామాల అటవీ సరిహద్దులను 25 ఏండ్లుగా అధికారులు తేల్చలేకపోతున్నారు. తమ పరిధని గోరంటాల గ్రామస్తులు తమ సరిహద్దు అని గజసింగవరం గ్రామస్తులు ఏండ్ల తరబడిగా అటవీ సరిహద్దు సమస్య తలెత్తిన నేటి వరకు అధికారులు పరిష్కరించిన దాఖలాలు కనిపించడం లేదు. సరిహద్దుల విషయమై రెండు గ్రామాల మధ్య గతంలో ఘర్షణలు జరిగిన సందర్భాలు లేకపోలేదు. సరిహద్దుల సమస్య పరిష్కరించాలని అప్పట్లో రాష్ట్ర అటవీశాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఫలితం లేక సమస్య యధావిధిగా ఉందని పలువురు వాపోతున్నారు. గతంలో గోరంటాల గజసింగవరం ఒక్కొక్క బీటుగా ఉండేదని దాని ఆధారంగానే తమ తమ గ్రామాల్లో అటవీ సరిహద్దు అధికంగా ఉంటుందని గోరంటాల గజసింగవరం గ్రామస్తుల మధ్య సరిహద్దుల వివాదానికి దారి తీసినట్లుగా తెలుస్తుంది. అప్పట్లో గోరంటాల బీటు ఉన్నప్పటికీ గజసింగవరం పరిధిలోనే అటవీ ప్రాంతం ఎక్కువగా ఉంటుందని ప్రాంతం వారు చెప్తున్నారు. గతంలో పదేళ్లపాటు సాగు చేసుకుని పండించుకున్న భూముల్లో పెరిగిన చెట్లను మాత్రమే తొలగిస్తున్నామని రాజేశ్వరరావు కాలనీవాసులు అంటున్నారు. తమపై అధికారులు కేసులు పెడతామని బెదిరించడం కాదని ముందు ఈ ప్రాంతంలోని సరిహద్దులు తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు. అటవీ అధికారులు ఇక్కడి హద్దులు తేల్చిన నాడే ఇక్కడి సమస్య శాశ్వతంగా పరిష్కరించబడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఎక్తాయాత్రను తరలిరండి

- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** ఈనెల 14 న కరీంనగర్‌లో నిర్వహించే హిందూ ఏక్తా యాత్రకు తరలిరావాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి లో శుక్రవారం నిర్వహించిన అభయాంజనేయ, కాశీవిశ్వేశ్వర విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాల సందర్భంగా హాజరైన్నారు. అనంతరం స్థానికంగా భక్తులతో మాట్లాడుతూ.... కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామాల్లో దేవాలయాలు నిర్మించే బాధ్యతలను నిర్వర్తించడం గొప్ప అదృష్టమని పేర్కొన్నారు. నిర్మాణంలో పాలుపంచుకున్న దాతలందరికి ఆలయ కమిటికి ధన్యవాదములు తెలిపారు. బండి సంజయ్‌ను శాలువాలతో సన్మానించారు. కమిటి చైర్మన్ మేడిపల్లి జనార్ధన్ రెడ్డి, కేతిరెడ్డి లక్ష్మారెడ్డి, నీలం రాంరెడ్డి, బూట్ల శ్రీనివాస్, పింగిళి కృష్ణారెడ్డి, నీలం రాంరెడ్డి, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, వెంకటేశం, చైతన్య, సంపత్, బిజెపి మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, సీనియర్ నాయకులు నాగరాజు, శ్రీనివాస్ గౌడ్, రాజు యాదవ్, సుగుణాకర్, బండి స్వామి, శ్రీధర్, చందు, అరవింద్ తదితరులు ఉన్నారు.

## జాతీయ స్థాయ శిక్షణ శిభిరానికి ఎంపిక



**చొప్పదండి ప్రభాతవార్త:** మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వాలిబాల్ జాతీయ శిక్షణ శిభిరానికి ఎంపికయ్యారు. ఈ మేరకు వరంగల్‌లో నిర్వహించిన తెలంగాణ వాలిబాల్అసోసియేషన్‌రాష్ట్ర స్థాయి అండర్ 16 బాల బాలికల విభాగంలో వాలిబాల్ ఎంపిక పోటీలలో 80 మంది బాలికలు వివిధ జిల్లాల నుండిపాల్గోనగా గుమ్లాపూర్ పా ఠశాలకు చెందిన మండల రక్షిత అత్యంత ప్రతిభ కనబర్చి కిలా వరంగల్ మైదానంలో నిర్వహించే జాతీయ స్థాయి శిక్షణ శిభిరానికి ఎంపికయ్యారు. పిఇటి మల్రి చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి ఎంపికైనట్లు తెలిపారు. చైర్మెన్ పొరండ్ల సుజాత, సర్పంచ్ అప్పిడి సౌజన్య, ఎంపిటిసి బత్తుల లక్ష్మినారాయణ, ఉపసర్పంచ్ శేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ బీసవేణి రాజశేఖర్ గౌడ్‌లు విద్యార్థినిని అభినందించారు.



## మాస్ట్రో విద్యార్థులకు అభినందన

**కోరుట్ల, ప్రభాతవార్త:** ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో స్థానిక మాస్ట్రో జూనియర్ కళాశాలకు చెందిన చిలివేరి రష్మిత ఎంపీసీ విద్యార్థినీ ద్వితీయసంవత్సలో 992మార్కులు సాధించి రాష్ట్ర ప్రథమ స్థానంలో, ద్వితీయ సంవత్సరం సీఈసీ విద్యార్థినీ ఆడెపు దీప్తి నందన 983మార్కులు సాధించి జగిత్యాల జిల్లా ప్రథమ స్థానం సాధించారు. కాగా వీరిని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌బాషా, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి బి.నారాయణలు అభినందించారు. విద్యార్థులకు అభినందించిన జిల్లా కలెక్టర్, జిల్లా నోడల్ అధికారులకు కళాశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## మోడల్ విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్

**చొప్పదండి ప్రభాతవార్త:** మండల పరిధిలోని రుక్మపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి వార్షిక ఫలితాలలో 10 జిపిఎ, సాధించిన, ఇంటర్మీడియట్ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ జిల్లా కమీషనర్ సుబ్బరాయుడు, జిల్లా విద్యాశాఖాధికారి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు ఇంటర్మీడియట్‌లో డి. శ్రవంతి 979/1000, పదవ తరగతిలో తోట కీర్తన 10 జిపిఎ, సిహెచ్ సంజన 10 జిపిఎ మార్కులు సాధించడంతో వారికి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే నిర్ణిత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. లక్ష్య సాధనకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. అత్యున్నత ఫలితాలు సాధించిన ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కోల రమేష్, సిబ్బందిని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీసులు నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజా మన్ననలు పొందాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**చందుర్తి, ప్రభాతవార్త:** పోలీసులు నిబద్దతతో పనిచేస్తూ ప్రజా మన్ననలు పొందాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా చందుర్తి సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్లను శుక్రవారం ఎస్పీ అకస్మికంగా తనిఖీ చేసి రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, లాక్ అప్, తదితర ప్రదేశాలను పరిశీలించారు. స్టేషన్‌లో రోజూవారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, తదితర రికార్డు స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్కిల్, పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న సిడి ఫైల్స్‌ను, పెండింగ్ ట్రాయల్స్‌లో ఉన్న సిడి ఫైళ్ళను, గ్రేవ్ కేసులలో ఉన్న సిడి ఫైళ్ళను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు నిబద్దతతో విధులు నిర్వహిస్తూ ప్రజాసేవకు అంకితం కావాలని, ప్రజల భాగస్వామ్యంతో గ్రామ పోలీసు వ్యవస్థను బలోపేతం చేయాలని విలేజ్ పోలీస్ అధికారి నిత్యం తనకు కేటాయించిన గ్రామాల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. ప్రజా ఫిర్యాదులో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని ప్రతి దరఖాస్తుకు రిసిప్ట్ ఇవ్వాలని, ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకుని తక్షణ సేవలు అందించాలన్నారు. సిసిటిఎన్ఎస్(క్రైమ్, క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టం) ద్వారా ప్రతి దరఖాస్తుదారులను యఫ్.ఐ.ఆర్‌లను, సిడిఫ్, పార్ట్-1, పార్ట్-2 రిమాండ్ సిడి, చార్జ్‌షీట్, కోర్టు డిస్పోజల్ ఆన్లైన్‌లో ప్రతిరోజు నమోదు చేయాలన్నారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి క్రైమ్ రేటు తగ్గించాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలని కేసులలో శిక్షణ శాతం పెంచాలని తద్వారా నేరాలను అదుపు చేయవచ్చున్నారు. బ్లూకోల్ట్స్, పెట్రోల్‌కార్ నిరంతరం గ్రామాల్లో 24 గంటలు గస్తీ నిర్వహించాలని, డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సమస్యలను పరిష్కరించాలని, పాత నేరస్థులపై నిఘా పెట్టాలని, సస్పెక్ట్, రౌడీ షీట్స్ మీద నిఘా ఉంచాలన్నారు. గ్రామీణ ప్రజలకు పోలీసు మీకోసం కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలు, నకిలీ గల్ఫ్ ఏజెంట్లు, షీ టీమ్, డయల్ 100, సీసీ కెమెరాల ఉపయోగం తదితర అంశాల మీద అవగాహన కల్పించాలన్నారు. పోలీసు అధికారులకు సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే హెచ్ఆర్ఎంఎస్ గ్రీవెన్స్ సెల్ ద్వారా పంపించాలని హెచ్ఆర్ఎంఎస్‌లో ఉన్న అన్ని మాడ్యుల్స్ ప్రతిఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. విధి నిర్వహణలో అధికారులు సిబ్బంది పోటీపడి విధులు నిర్వహించాలని అంకిత భావంతో విధులు నిర్వహించే వారికి రివార్డులు, అవార్డులు ప్రతినెలా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి, సిఐ కిరణ్ కుమార్, ఎస్ఐలు రమేష్, రమాకాంత్, ప్రభాకర్ పాల్గొన్నారు.



